



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక　PEN POWER TELUGU DAILY　ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11　సంచిక : 183　పేజీలు : 12　సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)　ప్రచురణ : విశాఖపట్నం　ఆదివారం 9 మార్చి 2025　వెల : 5/-రూ॥

VOLUME :11　ISSUE : 183　PAGES : 12　EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )　PUBLISHED : VISAKHAPATNAM　SUN 9 MARCH 2025　PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# మార్కాపురంను జిల్లా చేస్తాం

## మార్కాపురంలో చంద్రబాబు పర్యటన

## మహిళా దినోత్సవ కార్యక్రమాలకు హాజరు

## అనంతరం స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం

పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం చంద్రబాబు మార్కాపురంలో పర్యటించారు. మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. మార్కాపురం జిల్లా చేస్తామని వెల్లడించారు. మార్కాపురంను జిల్లా చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్లు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో నంద్యాలను జిల్లాగా చేసినా, మార్కాపురంను ప్రకాశం జిల్లాలోనే ఉంచారు. ఇవాళ చంద్రబాబు కొత్త జిల్లాపై స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇక పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే పార్టీ పదవులు భర్తీ చేస్తామని, కష్టపడిన వారికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు నాయకుల పనితీరుపై నివేదికలు

వివరాలు 2లో..

## ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజు

- మార్కాపురంలో చంద్రబాబు పర్యటన
- మహిళా దినోత్సవం
- మార్కాపురంలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకాశం జిల్లా మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళల స్టాల్స్ ను సందర్శించిన అనంతరం

వివరాలు 2లో..

## మహిళలు అత్యవసర పరిస్థితిలో 181 టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలి

- మహిళా దినోత్సవం
- ఏలూరు సీఆర్ రెడ్డి కాలేజిలో మహిళా దినోత్సవ వేడుకలు
- హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్



పెన్ పవర్ డెస్క్:ఏలూరులో సీఆర్ఆర్ కాలేజిలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలకు ఏపీ పౌర సరఫరాలు, ఆహార శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న నాదెండ్ల మనోహర్ జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. మహిళల ఆర్థికాభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితిలో 181 టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించి శాంతి భద్రతల విషయంలో

వివరాలు 2లో..

## గుజరాత్ కాంగ్రెస్‌లో కొందరు బీజేపీ కోసం పని చేస్తున్నారు

### రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

- బీజేపీతో కలిసి పనిచేసే వారిని బహిష్కరిస్తామన్న రాహుల్ గాంధీ
- బాధ్యతలు నెరవేర్చనంత వరకు అధికారం ఇవ్వాలని అడగకూడదన్న రాహుల్ గాంధీ
- గుజరాత్ ప్రజలు బీజేపీ 'బి' టీంను కోరుకోవడం లేదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తన గుజరాత్ పర్యటనలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీ నాయకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే బీజేపీతో కలిసి పనిచేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీతో

వివరాలు 2లో..

## పోసానికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధించిన విజయవాడ కోర్టు



- పోసానిపై జనసేన నేత శంకర్ ఫిర్యాదు
- విజయవాడ భవానీపురం పీఎస్ లో కేసు నమోదు
- కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:నటుడు పోసాని కృష్ణమురళికి విజయవాడ కోర్టు ఈ నెల 20 వరకు రిమాండ్ విధించింది. పీటీ వారెంట్ పై పోసానిని కర్నూలు జిల్లా జైలు నుంచి విజయవాడ తీసుకువచ్చిన భవానీపురం పోలీసులు

వివరాలు 2లో..

## ఏఎన్ యూ బీఎడ్ ప్రశ్నాపత్నం లీక్... పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

- బీఎడ్ మొదటి సెమిస్టర్ ప్రశ్నాపత్రం లీక్
- వెంటనే పరీక్షను రద్దు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు
- ముగ్గురు నిందితులు ఒడిశాకు చెందినవారిగా గుర్తింపు

వివరాలు 2లో..




## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం

- క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ
- మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి
- మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ



పెన్ పవర్ డెస్క్:తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిం దని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన

వివరాలు 2లో..

## 'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరించిన వైవీ సుబ్బారెడ్డి

- కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందన్న వైసీపీ నేతలు
- ఈ నెల 12న 'యువత పోరు' పేరిట ధర్నా కార్యక్రమం
- కూటమి మోసాలను ఎండగడతామన్న వైవీ సుబ్బారెడ్డి

పెన్ పవర్ డెస్క్:ఎన్నికల హామీలను అమలు చేయ కుండా యువతను కూటమి ప్రభు త్వం మోసం చేస్తోందని వైసీపీ నేత లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతిపై చంద్రబాబు సర్కారు మాట తప్పిందని మండిపడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై

వివరాలు 2లో..




## ఢిల్లీ మహిళలకు బీజేపీ ప్రభుత్వం శుభవార్త.. అర్హులైన వారికి నెలకు రూ.2,500

- అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని బీజేపీ హామీ
- మహిళా సమృద్ధి యోజనను త్వరలో అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి
- మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్న రేఖా గుప్తా

పెన్ పవర్ డెస్క్:అర్హులైన మహిళలకు నెల కు రూ.2,500 ఆర్థిక సహాయం అందించే మహిళా సమృద్ధి యోజన పథకాన్ని త్వరలో అమలు చేస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా వెల్లడించారు. ఎన్నికల సమయంలో అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఈ హామీ ని త్వరలో నెరవేరుస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో

వివరాలు 2లో..




## ముగిసిన రంగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం

- వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న
- కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి
- తొలుత ఓసారి పోస్టుమార్టం... ఏమీ తేలని వైనం
- అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు
- రంగన్న భార్య కోరిక మేరకు మరోసారి పోస్టుమార్టం
- కీలక అవయవాలు సేకరించిన ఫోరెన్సిక్ నిపుణులు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న కొన్నిరోజుల కిందట మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే, పోలీసు దెబ్బల వల్లే రంగన్న మరణించాడంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రంగన్న భార్య కూడా భర్త మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో



## సౌత్‌లో బీజేపీకి సీట్లు తగ్గతాయనేది రీజనల్ పార్టీల ఫేక్ ప్రచారం

పెన్ పవర్ డెస్క్: సౌత్ ఇండియాలో బీజేపీకి సీట్లు తగ్గుతాయనేది కేవలం రీజినల్ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శని వారం (మార్చి 8) నిజామాబాద్ లో ఎంపీ ధర్మపురి అరవింద్

వివరాలు 2లో..



ఎడిటర్ వ్యూ

# భారత్ ఆధీనంలోకి పీఓకే !

పాకిస్తాన్ ఇప్పుడో సమస్యల పుట్ట. ప్రజలకు మూడు పూటలా తిండి పెట్టే పరిస్థితి లేదు. కనీస అవసరాలు తీర్చే అవకాశాలు లేవు. ఇది సరిపోదన్నట్టుగా పాలు పోసి పెంచిన ఉగ్రవాదం ఆ దేశంపైనే తిరగబడుతున్న పరిస్థితి. అది కూడా సరిపోదన్నట్టుగా అణచివేస్తున్నారంటూ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు ప్రభుత్వంపై విరుచుకుపడున్నారు. మరే దేశానికైనా ఇన్ని సమస్యలుంటే పరిష్కారాల కోసం పాలకులు పని చేస్తారు. ఎలాగోలా ఆ కష్టాల నుంచి దేశాన్ని బటయపడేస్తారు. కానీ, పాకిస్తాన్ పాలకులకు మాత్రం దేశంలో ఎన్ని సమస్యలు ఉన్నా వాటన్నింటికీ ఒక్కటే సొల్యూషన్. అదే కశ్మీర్.! రాజకీయంగా పబ్బం గడుపుకోడానికి కశ్మీర్ అంశం వారికో అక్షయ పాత్రలా మారింది. ఇప్పుడు కూడా అదే చేసి ఇండియాతో చీవాట్లు తింది. మరో వైపు క్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌కు అప్పగిస్తే కశ్మీర్ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్. లండన్ పర్యటనలో ఖలిస్తాన్ వేర్పాటువాదులు ఆయన కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నించడంపై విదేశాంగశాఖ మండిపడింది. తమ దేశంలో ఇలాంటి అరాచకాలు సహించేది లేదని ఖలిస్తాన్ వేర్పాటువాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించింది. లండన్ పర్యటనలో ఒకేసారి అటు ఖలిస్తాన్ వేర్పాటువాదులు , ఇటు కశ్మీర్ వేర్పాటువాదులకు ధీటైన సమాధానం ఇచ్చారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ . కశ్మీర్ సమస్యకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందని ప్రశ్నించిన పాక్ జర్నలిస్ట్‌కు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి దొంగిలించిన కశ్మీర్ భూభాగాన్ని తిరిగి ఇచ్చినప్పుడే ఈ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు.ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్ముకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు జైశంకర్. అంతేకాకుండా అక్కడ అసెంబ్లీ ఎన్నికలను కూడా విజయవంతంగా ముగించినట్టు చెప్పారు. కశ్మీర్ ప్రజలకు ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయాన్ని అందించినట్టు ప్రకటించారు. జైశంకర్ పర్యటన సందర్భంగా లండన్‌లో ఖలిస్తాన్ వేర్పాటువాదులు మళ్లీ రెచ్చిపోయారు. జైశంకర్ కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నించారు. జైశంకర్ కారు ముందు భారత త్రివర్ణ పతాకాన్ని అవమానించారు. ఈ ఘటనపై విదేశాంగశాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది . భద్రతా లోపాలు బయటపడ్డాయిని , అరాచకశక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసంది.లండన్ లోని ఛాథమ్ హౌస్‌లో అధికారిక సమావేశాలు ముగించుకున్న జైశంకర్ బయటకు వచ్చారు. అదే సమయంలో ఖలిస్థానీ వాదులు అక్కడ ఆందోళన చేపట్టారు. ఖలిస్తాన్ జెండాలతో నిరసన తెలిపారు. ఓ దుండగుడు విదేశాంగ మంత్రి కారు వద్దకు దూసుకొచ్చాడు. అతడి చేతిలో భారత జాతీయ జెండా ఉండగా దాన్ని అవమానించేలా ప్రవర్తిస్తూ నినాదాలు చేశాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వెంటనే అతడిని పట్టుకున్నారు. ఖలిస్తాన్ అనుకూల వాదులను లండన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బ్రిటన్ విదేశాంగశాఖ కూడా ఈ వ్యవహారంపై స్పందించింది. శాంతియుత నిరసనలకు మాత్రమే తమ దేశం అనుమతిస్తుందని , హింసకు పాల్పడితే సహించేది లేదని ఖలిస్తాన్ వాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించిందిపాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో కీలక చర్చ జరుగుతోంది. అప్పుడే ఆ దేశ మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం సారాంశం మన కశ్మీర్‌లో ప్రజల హక్కుల కోసం పాక్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందని చెప్పడం. అంతేకాదు, కశ్మీర్‌లో ప్రజలు ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకునేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనీ.. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని తీర్మానం చేశారు. ఆ తీర్మానా న్ని ఆ దేశ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది కూడా. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే ఆ తీర్మానాన్ని అక్కడి విపక్షాలు బాయ్‌కాట్ చేశాయి. ఇదే సమయంలో ఐక్యరాజ్యసమితిలో చర్చ సందర్భంగా పాకిస్తాన్ తీరుపై భారత ప్రతినిధి నిప్పులు చెరిగారు. గతేడాదే కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారనీ, కొత్తగా ఓటింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. కశ్మీర్‌పై పనికి మాలిన ఆరోపణలు మానేసి పాకిస్తాన్ తన అంతర్గత సమస్యలపై ఫోకస్ పెట్టాలని గడ్డి పెట్టారు.కశ్మీర్‌పై పాకిస్తాన్ తీర్మానం విషయానికి వస్తే.. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనేది దాని అసలు పాయింట్. కాని, అందులో అసలు పాయింటే లేదు. ఒక్కసారి చరిత్రలోకి వెళితే ఆ క్లారిటీ పాకిస్తాన్‌కు వస్తుంది. కశ్మీర్ ఒకప్పుడు స్వతంత్ర సంస్థానం. 1947లో బ్రిటిష్ పాలన ముగిశాక సంస్థానాలపై సర్వాధికారాలు వాటి ప్రభువుల చేతికి వచ్చాయి. భారత్, పాకిస్తాన్ విభజన జరిగిన తర్వాత పూర్వపు సంస్థానాల్లో ఏది ఎటు చేరాలన్న ప్రశ్న వచ్చింది. తమ సంస్థానం భారత్, పాక్ రెండింట్లో ఏ దేశంలో కలిసేదీ నిర్ణయించే అధికారం ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్టు సంస్థానాధీశులకి ఇచ్చింది. ఆ ప్రకారం జమ్మూ కశ్మీర్ మహారాజు హరిసింగ్ నిర్ణయం చేసేలోపే పాకిస్తాన్ దుర్మార్గంగా దండెత్తించింది. జనావాసాలను కబళిస్తూ పాక్ సైన్యం శ్రీనగర్ దరిదాపులకు వచ్చేసింది. ఆ దశలో కశ్మీర్ మహారాజు హరిసింగ్ తన రాజ్యాన్ని భారత్‌లో చట్టబద్ధంగా, యథావిధిగా విలీనం చేశారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడైతే భారత్‌లో విలీనమైందో, దాని ప్రాదేశిక సమగ్రతను రక్షించటం భారత ప్రభుత్వ బాధ్యతైంది. ఆ వెంటనే కశ్మీర్‌లోకి దూసుకొస్తున్న పాక్ సైన్యాన్ని అడ్డుకునేందుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రంగంలోకి దిగింది.పాకిస్తాన్ ఆక్రమించుకున్న ఒక్కో ప్రాంతాన్నీ సాధించుకుంటూ ఆర్మీ ముందుకు కదిలింది. మరికొన్ని రోజులు అదే పోరాటం జరిగితే ప్రస్తుతం పీవోకేగా చెబుతున్న ప్రాంతం అప్పుడే ఇండియాలో అంతర్భాగమై ఉండేది. కానీ, అలా జరగలేదు. ఆర్మీ జనరల్స్ వద్దన్నా వినకుండా సైనిక చర్యలను అర్ధాంతరంగా ఆపించేశారు నెహ్రూ. పాక్‌పై ఫిర్యాదు చేస్తూ ఐక్యరాజ్యసమితి గడప తొక్కారు. మహారాజు సంతకంతో ఖరారైపోయిన విలీనాన్ని స్వయంగా తానే తిరగదోడారు. ప్రజాభిప్రాయ సేకరణ జరగాలంటూ దేశంలో మరే సంస్థానానికీ పెట్టని షరతు జమ్మూ కశ్మీర్ విషయంలో ఎవరూ అడక్కుండానే చొప్పించారు. ఆక్రమించిన ప్రాంతాలనుంచి పాకిస్తాన్ వైదొలిగాక ప్లెబిసైట్ జరిపించడానికి ఐక్యరాజ్యసమితి సైతం ఓకే చెప్పింది. అయితే, ఆ ప్రకారం వైదొలగడానికి పాకిస్తాన్ నిరాకరించింది. ఇలా మన కశ్మీర్ పాకిస్తాన్‌లో అంతర్భాగమై పడరానిపాట్లు పడుతోంది. ఇది ఎవరూ చెరిపేయలేని నిజం.నిజానికి.. మెజారిటీ ప్రజలు తమను భారత్‌లో విలీనం చేయాల్సిందిగా ఓటు వేస్తే పీవోకే భారత్‌లో కలిసి తీరాల్సిందే. అందుకు, సంబంధించిన రిజల్యూషన్ 1948లోనే ఆమోదం పొందింది. 1948లో అప్పటి ప్రధాని నెహ్రూ కశ్మీర్ సమస్యని ఐక్యరాజ్యసమితికి నివేదించడం వలన యూఎన్ ఈ రిజల్యూషన్‌ను అమోదించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో రెఫరెండం నిర్వహించి, ఓటింగ్ ఆధారంగా అక్కడి ప్రజలు ఎటు వైపు ఉండాలో నిర్ణయించు కుంటారనీ, దాని ప్రకారమే పీవోకే భవిష్యత్ నిర్ణయం జరుగుతుందనేది తీర్మానం సారాంశం. పీవోకేలో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయిన తర్వాత భారత్ అధీనంలో ఉన్న కశ్మీర్ ప్రాంతంలో రెఫరెండం నిర్వహించాలని పేర్కొంది ఐక్యరాజ్యసమితి. కానీ అప్పట్లో రెఫరెండం నిర్వహించడానికి పాకిస్తాన్ నిరాకరించింది. ఐక్యరాజ్యసమితి జస్ట్ భారత కశ్మీర్‌లో మాత్రమే రెఫరెండం నిర్వహించాలని తీర్మానం చేసిందనీ, పీవోకేలో కాదని వాదించింది. వాస్తవం ఏంటంటే.. మొదట పాకిస్తాన్ తన అధీనంలో ఉన్న కశ్మీర్, గిల్గిట్ బాల్టిస్టాన్‌లలో రెఫరెండం నిర్వహించాలి. అది కూడా ఐక్యరాజ్యసమితి పరిశీలక బృందం పర్యవేక్షణలోనే జరగాలి. కానీ, ఇప్పటి వరకూ అది జరగలేదు. ఎందుకంటే, రెఫరెండం నిర్వహిస్తే జరిగేదేంటో ఇస్లామాబాద్‌కు తెలుసు కాబట్టి. ఇవన్నీ తెలిసి కూడా పాకిస్తాన్ ప్రజలను మభ్యపెట్టేందుకు మన కశ్మీర్‌పై తీర్మానాలతో టైం వేస్ట్ చేస్తోంది. పాకిస్తాన్‌కు బుద్ధి రావాలంటే పీవోకేను సైనిక చర్యతో భారత్‌లో విలీనం చేయాలి. అప్పుడుకానీ ఇస్లామాబాద్ దారికిరాదు.

# మార్కాపురంను జిల్లా చేస్తాం

- మొదటి పేజీ తరువాయి
తెప్పించుకుంటున్నానని చంద్రబాబు వెల్లడించారు. అన్ని ఎన్నికల్లో మనం గెలిస్తే కార్యకర్తలకు గౌరవం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఎన్నికలోనూ గెలవడం ద్వారా రాష్ట్రంలో సుస్థిరపాలన వస్తుందని చెప్పారు. కార్యకర్తల శరీరంలోని ప్రతి రక్తపు బొట్టూ పసుపు రంగేనని చంద్రబాబు ఉద్ఘాటించారు. నాయకులు వెళ్లిపోవచ్చేమో కానీ కార్యకర్తలు ఒక్క అడుగు కూడా అటూ ఇటూ వేయరని అన్నారు. కార్యకర్తల రుణం ఎలా తీర్చుకోవాలనే దానిపైనే ఆలోచిస్తున్నామని చెప్పారు. కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు చెప్పినా నిర్వహించడంలేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో మీటింగులు జరిపినా... కార్యకర్తలతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహిస్తేనే ఆప్యాయత కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. మిమ్మల్ని కళ్లెదుట చూసుకుంటే మాట్లాడుతుంటే అనుబంధం పెరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో కొందరు టీడీపీ నేతలు వైసీపీ వాళ్లతో లాలూచీ పడినట్టు తనకు తెలిసిందని, ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. తాను ఈ మాట చెబితే... వైసీపీ వాళ్లు గింజుకుంటున్నారని... ఏం, మా వాళ్లు మీతో లాలూచీ పడాలా? అని ప్రశ్నించారు. ప్రాణాలు పోగొట్టుకున్న కార్యకర్తలకు కాకుండా మీకు పనులు చేయాలా మేము? అంటూ నిలదీశారు.

## మహిళలు అత్యవసర పరిస్థితిలో 181 టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలి

- మొదటి పేజీ తరువాయి
రాజీ పడేది లేదు.... మీ వెంటే మేముంటాం అంటూ మంత్రి భరోసా ఇచ్చారు. “వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి రాష్ట్రంలో కోటి మందికి పైగా మహిళలకు దీపం–2 పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇస్తాం. ఇప్పటికే 96.40 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో నాణ్యమైన బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నాం. పార్లమెంట్ లో ప్రవేశపెట్టబోయే మహిళల అక్రమ రవాణా నిరోధక బిల్లుకు పూర్తిగా మద్దతిస్తాం. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతోపాటు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నాం” అని నాదెండ్ల వివరించారు.
కాగా, ఈ కార్యక్రమంలో తొలుత రూ.131.82 కోట్ల చెక్కును మంత్రి డ్వాక్రా సంఘాల
మహిళలకు అందజేశారు. అనంతరం డ్వాక్రా సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోసానికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధించిన విజయవాడ కోర్టు

- మొదటి పేజీ తరువాయి
చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి పోసానికి రిమాండ్ విధించారు. జనసేన నేత శంకర్ ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్ స్టేషన్ లో పోసానిపై కేసు నమోదైంది. కోర్టులో హాజరుపరిచిన సందర్భంగా, పోసాని న్యాయమూర్తి ఎదుట తన గోడు వెళ్లబోసుకున్నారు. తనపై అక్రమంగా కేసులు పెట్టారని తెలిపారు. ఇంచుమించు ఒకే అంశంపై కేసులు పెట్టి అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారని పేర్కొన్నారు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని న్యాయమూర్తికి వివరించారు. కాగా, రిమాండ్ విధించిన నేపథ్యంలో, పోసానిని మళ్లీ కర్నూలు జిల్లా జైలుకు తరలించనున్నారు.

## ఏఎన్ యూ బీఎడ్ ప్రశ్నాపత్నం లీక్...
## పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

**పెన్ పవర్ డెస్క్:**ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షల్లో నిన్న ప్రశ్నాపత్రం లీక్ కావడం తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్పరీక్ష జరగాల్సి ఉండగా... పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ బయటికొచ్చింది. దీనిపై విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించి, పరీక్షను రద్దు చేశారు.
కాగా, ఈ పేపర్ లీక్ వ్యవహారంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పేపర్ లీక్ తో సంబంధం ఉందని భావిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరు ముగ్గురు ఒడిశాకు చెందినవారిగా గుర్తించారు.

## గుజరాత్ కాంగ్రెస్‌లో కొందరు బీజేపీ కోసం పని చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి
కలిసి పనిచేసే వారిని పార్టీ నుండి బహిష్కరిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మన బాధ్యతలను నెరవేర్చనంత వరకు అధికారం ఇవ్వాలని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ రాణించాలంటే... కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీజేపీకి మద్దతిస్తున్న వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ ప్రజలు బీజేపీ ‘బీ’ టీంను కోరుకోవడం లేదని, సరైన ప్రత్యర్థి కావాలని కోరుకుంటున్నారని అన్నారు.

## సౌత్‌లో బీజేపీకి సీట్లు తగ్గతాయనేది రీజనల్ పార్టీల ఫేక్ ప్రచారం

- మొదటి పేజీ తరువాయి
మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్?కు వెళ్లలేదని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్?కు దళితులపై ప్రేమ ఉంటే సీఎం కుర్చీ ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీ రిజర్వేషన్ చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్?లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అడ్డుపుల్ల వేస్తున్నారని.. నవోదయ నిజామాబాద్ రూరల్?లో వద్దని.. బోధన్?లోని నిజాం సుగర్స్ భూమిలో ఏర్పాటు చేయాలనడం సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలు అని.. వాళ్ల పని కూడా నేనే చేయాల్సి వస్తోందని ఘాటు విమర్శలు చేశారు. రేవంత్ సర్కార్ బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

## ముగిసిన రంగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం

- మొదటి పేజీ తరువాయి
ఆయన మృతదేహానికి రీపోస్టుమార్టం చేశారు. పులివెందులలో రంగన్న మృతదేహానికి 4 గంటల పాటు రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఫోరెన్సిక్ నిపుణులు రంగన్న మృతదేహం నుంచి పలు అవయవాలు సేకరించారు. ఆ అవయవాలను భద్రపరిచి పరీక్షల కోసం తరలించారు. సిట్ , రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో వైద్యులు ఈ రీ పోస్టుమార్టం ప్రక్రియను నిర్వహించారు.
వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షి కావడంతో రంగన్న మృతి చెందగానే తొలుత ఓసారి పోస్టుమార్టం నిర్వహించారు. అందులో ఏమీ తేలలేదు. కానీ, ప్రభుత్వ పెద్దలు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తుండడంతో రీ పోస్టుమార్టం చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు.

## ‘యువత పోరు’ పోస్టర్ ఆవిష్కరించిన వైవీ సుబ్బారెడ్డి

- మొదటి పేజీ తరువాయి
పోరాడేందుకు ‘యువత పోరు’ పేరిట కార్యాచరణ రూపొందించారు. ‘యువత పోరు’ పోస్టర్ ను వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి నేడు ఆవిష్కరించారు.తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ... మార్చి 12న అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ‘యువత పోరు’లో భాగంగా ధర్నాలు చేపడతామని వెల్లడించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెప్పారు. జగన్ 17 వైద్య కళాశాలలను తీసుకువచ్చారని, అప్పట్లోనే 5 కాలేజీలు ప్రారంభించారని వైవీ సుబ్బారెడ్డి వివరించారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ మోసాలను బయటపెడుతూ ‘యువత పోరు’ను విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి కూడా పాల్గొన్నారు.

## ఢిల్లీ మహిళలకు బీజేపీ ప్రభుత్వం శుభవార్త.. అర్హులైన వారికి నెలకు రూ.2,500

- మొదటి పేజీ తరువాయి
హామీలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఢిల్లీలో పేద మహిళలకు ఆర్థిక సహాయం పథకాన్ని ఆమోదించినట్లు ఆమె తెలిపారు. ఈ పథకం అమలు పర్యవేక్షణకు తన నేతృత్వంలోనే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీలో ఆశిష్ సూద్, పర్వేశ్ శర్మ, కపిల్ మిశ్రా వంటి సీనియర్ మంత్రులు ఉన్నట్లు చెప్పారు. ఈ పథకం కింద పేర్ల నమోదుకు ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామని ఆమె తెలిపారు.

## ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజు

- మొదటి పేజీ తరువాయి
మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజవుతుందని హెచ్చరించారు. ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సంపాదించకపోతే పురుషులు చులకనగా చూస్తారని అన్నారు. ఈ ఏడాదిలో లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేస్తామని చెప్పారు. ఆడబిడ్డలు సంపాదించేందుకే డ్వాక్రా ప్లాట్ ఫామ్ సృష్టించామని వెల్లడించారు. ఖఇక, తాను రాజకీయాల్లో ఉండడం వల్ల డబ్బు సంపాదించలేకపోయానని... తన అర్ధాంగి భువనేశ్వరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారని తెలిపారు. ఇంట్లో నాకు కూడా డబ్బులిచ్చే స్థాయికి భువనేశ్వరి ఎదిగారు అని చంద్రబాబు గర్వంగా చెప్పారు.

**పోలీస్ ‘శక్తి’ యాప్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

మార్కాపురం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ రూపొందించిన ‘శక్తి’ యాప్ ను ఆవిష్కరించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించేలా చేనేత రథాన్ని ప్రారంభించారు. ఈ–వ్యాపారి పోర్టల్ డెలివరీని కూడా చంద్రబాబు ప్రారంభించారు.

## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం

- మొదటి పేజీ తరువాయి
బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా భావిస్తున్నానని అన్నారు. ముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. మహిళల సారథ్యంలో ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని వ్యాఖ్యానించారు.

# సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్..

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..**



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 8 :** జిల్లా, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజిఆర్ఎస్ ) కార్యక్రమం సోమవారం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లాలో ఎంఎల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఇకపై ప్రతి సోమవారం పీజిఆర్ఎస్ జరగనున్నట్లు చెప్పారు. కావున దీనిని ప్రజలు గమనించి జిల్లా ప్రధాన కేంద్రం, మండలాల్లో సోమవారం ఉదయం 10.00 గం.ల నుంచి మధ్యాహ్నం 02.00 గం.ల వరకు జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు తమ దరఖాస్తులను అందించి సమస్యలను తెలియజేసి, పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా



# ఓ 'మహిళా' నిండుసభలో నీ స్థానం ఎక్కడ !

## జిల్లా మంత్రి సాక్షిగా మగువలసభలో మగవారు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 8:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో మగువల స్థానంలో మగవారే అధికమయ్యారు. విశాఖపట్నం ఉడా చిల్డ్రన్ ఎరీనా లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాలకు ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇది పూర్తిగా మహిళల దినోత్సవం కార్యక్రమం అయినప్పటికీ వేదికపై అధిక శాతం అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులతో వేదిక నిండిపోవడంతో ఇది అంతర్జాతీయ మహిళా దినోత్సవమేనా ! మహిళా దినోత్సవ వేడుకల్లో అధిక శాతం మగవారు ఉండడంతో ఆహుతులు ఒకింత ఆశ్చర్య అసహనానికి గురయ్యారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమే కానీ మహిళల కార్యక్రమంలో మగవారు మరియు అధికారులు అధిక శాతం వేదికపై ఉండడంతో మహిళలలో కొంత నిరుత్సాహం కనపడింది. ఇన్చార్జ్ మంత్రి తన ఉపన్యాసంలో మహిళా సాధికారతపై మహిళ అభివృద్ధికి స్వయం సహాయక బృందాలు, మహిళల భద్రత, పలు అంశాలతో సుదీర్ఘ ప్రసంగంలో అంశాలు ఉన్నప్పటికీ వాటిని మహిళా దినోత్సవం రోజున ఆడుతూ పాడుతూ గడప వలసిన సమయంలో అధికార సమావేశంలో పాల్గొన్నట్లుగా సమావేశంలో పాల్గొన్న మహిళలు భావించారు.





# రుషికొండ బీచ్ కు పూర్వ వైభవం తెస్తాం



## భీమిలి ఎమ్మెల్యే గంటా



**భీమిలి,పెన్ పవర్, మార్చి 8 :**రుషికొండ బీచ్ లో ప్రతిష్ఠాత్మకమైన బ్లూ ఫ్లాగ్ ఎగురవేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావు చెప్పారు. శనివారం బీచ్ ను సందర్శిం చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశం లో బ్లూ ఫ్లాగ్ గుర్తింపు గల బీచ్ లు పది ఉండ గా, రాష్ట్రంలో రుషికొండ బీచ్ కు మాత్రమే ఆ సర్టిఫికేషన్ ఉందన్నారు. బ్లూ ఫ్లాగ్ గుర్తింపుని చ్చే డెన్మార్క్ సంస్థ నిర్దేశించే ప్రమాణాల వల్ల జాతీయ, అంతర్జాతీయ టూరిస్టులు రుషికొండ బీచ్ కు అధిక సంఖ్యలో సందర్శించడానికి అవ కాశం ఉంటుందని తెలిపారు. బ్లూ ఫ్లాగ్ సర్టిఫి కేషన్ కోసం ప్రతిబంధకంగా ఉన్న సీసీ కెమెరా లు, బాత్ రూంలు, నీటి నాణ్యత, పార్కింగ్, పోలీ సింగ్, ట్రాఫిక్, పాత్ వేల మరమ్మతులు, భద్రత తదితర సమస్యలను పరిష్కరించామని వివ రించారు. మార్చి14 వ తేదీన వచ్చే డెన్మార్క్ సంస్థ ప్రతినిధులు ఇక్కడి పరిస్థితుల కు సంతృప్తి చెంది, బ్లూ ఫ్లాగ్ ఎగురవేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జీవీఎంసీ, వి.ఎం. ఆర్.డి.ఎ., టూరిజం, పోలీసు తదితర విభాగా ల సమన్వ యంతో రుషికొండ బీచ్ ను దేశంలో నే నెంబర్ వన్ గా చేస్తామ న్నారు.షాపులపై ఎవరికీ నష్టం కలుగకుండా నిర్ణయం 2014-19 లో తాను మంత్రిగా ఉన్న ప్పుడు రుషికొండ బీచ్ ఫ్రంట్ అభివృద్ధి కోసం అక్కడున్న 44 షాపుల వారికి ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించా మని గంటా శ్రీనివాసరావు గుర్తు చేశారు. వీరం దరి కీ ఉచితంగానే షాపులు కేటాయించామని తెలిపా రు. బీచ్ కు పర్యాటకుల తాకిడి పెరగ డంతో ఆ 44 షాపుల సంఖ్య 175 కు పెరిగింద ని ఆయన చెప్పారు. చాలా షాపుల వాళ్లు కేటాయించిన విస్తీర్ణాన్ని మించి ముందుకు వచ్చి పాత్ వే లను కూడా ఆక్రమించారన్నారు. బ్లూ ఫ్లాగ్ బీచ్ స్థాయికి తగ్గకుండా, షాపుల వారి జీవనోపాధికి నష్టం కలుగకుండా అధికారులతో చర్చించి తొందర్లోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నిధుల కొరత కారణంగా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ బీచ్ నిర్వహణకు ఇబ్బంది పడు తున్నందున గతంలో మాదిరిగా నిర్వహణ బా ధ్యతలను ప్రైవేట్ ఆపరేటర్ కు అప్పగించే అవకాశాలను పరిశీలిస్తామని వెల్ల డించారు. ప్రభుత్వానికి ఆదాయం తీసుకు వ చ్చే చర్యలు చేపడతామన్నారు. టూరిజం డెవ లప్మెంట్ కార్పొరేషన్ రీజినల్ డైరక్టర్ జగదీష్, అసిస్టెంట్ మేనేజర్ బసంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ రమణ, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్ నొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# మహిళ రక్షణకు 'శక్తి' మొబైల్ యాప్







- రాష్ట్ర హెూంశాఖా మంత్రి వంగలపూడి అనిత
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసు సిబ్బందితో మమేకమై
- మహిళా ఉద్యోగులకు స్వయంగా వడ్డన చేసి,
- సహపంక్తి భోజనం చేసిన మంత్రి మరియు ఇతర పోలీసు అధికారులు
- విధి నిర్వహణలో మహిళా పోలీసుల సాధక, బాధలు అడిగి తెలుసుకున్న మంత్రి అనిత

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,మార్చి 8 :**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులతో రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగల పూడి అనిత పోలీసు కార్యాలయ ప్రాంగణంలో మమేకమై, వారితో మార్చి 8న 'ఇష్టా గోష్టి' నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర హెూంశా ఖా మంత్రి వంగలపూడి అనిత మహిళా పోలీ సు అధికారులు, మహిళ సంరక్షణ పోలీసులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు అడిగిన ప్రశ్న లకు సమాధానాలు తెలిపి, వారిలో స్ఫూర్తి నింపారు.మహిళా పోలీసు ఉద్యోగులు విధి నిర్వహణలో ఉన్నపుడు వారి పిల్లల సంరక్షణ ను చూసేందుకు ఇంటిలో కుటుంబ సభ్యులు ఎవ్వరూ లేని సమయంలో తీవ్రమైన ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, వారిని సంరక్షించేం దుకు,పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏదైనా చైల్డ్ కేర్ సెంటరు ప్రారంభిస్తే బాగుంటుందని కోరగా, అందుకు సానుకూలంగా హెూంమంత్రి స్పందిం చి, త్వరలో ముఖ్యమంత్రితో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఇద్ద రు పిల్లలను పెంచేందుకు చైల్డ్ కేర్ లీవు మంజూ రు చేస్తుండగా, మూడో బిడ్డను పెంచేందుకు కూడా చైల్డ్ కేర్ లీవు వర్తింపజేసేందుకు కృషి చేస్తామన్నారు. పోలీసు ఉద్యోగులకు వీక్లీ ఆఫ్ను కూడా అమలు చేసేందుకు అవకాశాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రజల్లో డ్రగ్స్, మహిళల భద్రత పట్ల అవగాహన కల్పించేందుకు వుమన్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ను త్వర లో నెలకొల్పుతామన్నారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిఘా వేయాలని, వారు ఏమి చేస్తున్నది, ఎక్కడకు వెళ్ళుతున్నది వంటి విష యాలను వారి తల్లిదండ్రులు గమనించాలన్నా రు. మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని, త్వరలో మొబైల్ ఫోన్లకు 'శక్తి' యాప్ ను అందుబాటులోకి తీసుకొని వస్తామ న్నారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్. బటన్ ప్రెస్ చేస్తే, వారు ఉన్న ప్రాం తం వివరాలు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు, డయల్ 112కు చేరుతుందని, వెంటనే పోలీసు లు అప్రమత్తమై సంఘటనా స్థలంకు చేరుకొని, వారికి రక్షణ కల్పించే విధం గా చర్యలు చేపడు తున్నామన్నారు. మహిళా సంరక్షణ పోలీసుల సేవలను సమర్ధవంతంగా వినియోగించేందుకు ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకొంటామని, ఎం.ఎస్. పి.లపై పూర్తి పర్యవేక్షణ పోలీసుశాఖకే అప్పగిస్తామన్నారు. 6వ తరగతి నుండి విద్యా ర్థులకు నిర్భందంగా ఎన్.సి.సి లేదా ఎన్.ఎస్. ఎస్. లేదా స్కాట్స్ శిక్షణ ఇస్తే బాగుంటుందన్న సూచనకు మంత్రివర్యులు సానుకూలంగా స్పం దించి, విద్యాశాఖమాత్యుల దృష్టికి తీసుకొని వెళ్ళి, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు ఇది వర్తింపజేసే విధంగా చర్యలు చేపడతామన్నా రు. మహిళా పోలీసు సిబ్బందికి ప్రమోషన్స్ లో 33శాతం రిజర్వేషను వర్తింప జేసేందుకు జారీ చేసిన జి.ఓ. నంబరు 84ను మళ్ళీ అమలు చేయాలని విజ్ఞప్తి చేయగా, చట్టపరమైన అంశా లను పరిశీలించి, నిర్ణయం తీసుకుంటామ ని హామీ ఇచ్చారు. పోలీసుశాఖ ఉద్యోగులు చికి త్సకు ఉద్దేశించిన ఆరోగ్య భద్రతను పరిశీలిస్తు న్నామని, వీటిని అభివృద్ధిపర్చి, కార్పొరేటు వైద్యం పొందేలా చర్యలు చేపడతామన్నారు. అదే విధంగా హెల్త్ ఇన్సూరెన్సు పొందే విధంగా కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర హెూంశాఖామాత్యులు వంగలపూడి అనిత

అన్నారు.అనంతరం, విధి నిర్వహణలో సమర్ధ వంతంగా సేవలందిస్తున్న పోలీసుశాఖలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళ ఉద్యోగులను మంత్రివర్యులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికల ను, ప్రశంసా పత్రాలను అందజేసారు. అదే

విధంగా మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వక్తృ త్వ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజే తలుగా నిలిచిన విద్యార్థులకు మంత్రి బహు మతులను, సర్టిఫికేట్స్ ను అందజేసారు.మహిళా దినోత్సవం సందర్భంగా హెూంమంత్రి అనిత కేక్ కట్ చేసి, మహిళా ఉద్యోగులకు పంచి పెట్టారు. జిల్లా పోలీసుశాఖ మహిళల భద్రతకు ప్రత్యేకంగా రూపొందించిన మహిళ భద్రత లోగోను మంత్రి ఆవిష్కరించారు. అనం తరం, మహిళా ఉద్యోగులకు మంత్రి జిల్లా ఎస్పీ, కమాండెంట్, స్థానిక ఎమ్మెల్యే అధితి గజప తిరాజు స్వయంగా వడ్డించి, వారితో కలసి, సహ పంక్తి భోజనం చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కమాండెంట్ మాలిక గార్గ్, ఎమ్మెల్యే అధితి గజపతిరాజు,అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, వివిధ విభాగాలకు చెందిన హిళా పోలీసు అధికారులు, సిబ్బంది, మహిళా సంరక్షణ పోలీసులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో కీలకపాత్ర మహిళలదే





నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

**విశాఖ ఉత్తరం,పెన్ పవర్.మార్చి 8 :**సమాజాభివృద్ధిలో మహిళలదే కీలక పాత్రని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం మద్దిలపా లెం కృష్ణ కాలేజీ రోడ్లో ఉన్న వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్ష రాలు పేడాడ రమణకుమారి ఆధ్వర్యంలో జరి గిన కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అ మర్నాథ్ మాజీ శాసనసభ్యులు తిప్పల నాగి రెడ్డి, తిప్పల గురుమూర్తి, రెడ్డి వైయస్సార్ సిపి నాయకులు తిప్పల దేవన్, డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, పలువురు కార్పొరేటర్లు వైయ స్సార్ సిపి నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముం దున్నారని సమాజాభివృద్ధిలో మహిళ లదే కీలక పాత్ర అని పేర్కొన్నారు. స్త్రీ లేనిదే జననం లేదు స్త్రీ లేనిదే జగత్తు లేదు యావత్ సమాజా నికి మహిళలే మూలమని తెలిపారు. అలాంటి మహిళపై ఇప్పటికీ అక్కడక్కడ అన్యాయాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. మహిళలు ఇటు ఇంటిని చక్కదిద్దుతూ మరో ప్రక్క ఉద్యోగాలు చేస్తున్నారని అంతట ఓర్పు స్త్రీ మూర్తికే ఉంద ని పేర్కొన్నారు. ప్రతి ఏట మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుం టున్నామని,

ఈ సందర్భంగా మహిళలందరికీ మేయర్ శుభా కాంక్షలు తెలిపారు.తదుపరి మ హిళలందరికీ సన్మాన కార్యక్రమం తో పాటు సాంస్కృతి కార్యక్మాలు నిర్వహించిన అనం తరం నారీమ ణులకు భోజన కార్యక్రమం ఏ ర్పాటు చేశారు.

## నీలకంఠాపురం పంచాయతీలో పిసా కమిటీ సమావేశం..



**కురుపాం, పెన్ పవర్, మార్చి -8,** కురుపాం మండలం నీలకంఠాపురం పంచాయతీ లో పీసా కమిటీ ఉపాధ్యక్షులు కార్యదర్శులు సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి పీసా అధ్యక్షులు, సర్పంచ్ అడ్డాకుల మన్మధరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం పంచాయతీలో వివిధ గ్రామాల కు చెందిన పలువురు ప్రధానమైన సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా వేసవి సమీపిస్తున్న తరుణంలో త్రాగునీరు ఇబ్బంది లేకుండా అన్ని గ్రామాలకు చూడాలని మరి కొన్ని గ్రామలైన చిరికొండ ,సల్దంగి సంధిగూడ,కేదారాలంక, గ్రామాలకు రోడ్డు సదుపాయాలు కల్పించాలిని నాయుడు గూడ, పెదగూడ,గ్రామాలలో మంజూరైన స్కూల్ ప్రహరీలు గ్రామస్తులు ప్రేమేయాలు లేకుండా బయట వ్యక్తులు వచ్చి పనులు నిర్వహించడం పై ఆయా గ్రామాల పీసా ఉపాధ్యక్షులు కార్యదర్శులు మండిపడ్డారు మరికొన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పనకు కార్యక్రమం పంచాయితీ 14 గ్రామాల పీసా ఉపాధ్యక్షుడు కార్యదర్శి లు ట్రైబల్ రైట్స్ పోరాం జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణ . పంచాయితీ పీసా ఉపాధ్యక్షుడు బిడ్డిక రామారావు విజయ ఆలిం లయ సంస్థ నుండి పాల్గొన్నారు.

## మా గ్రామానికి సి.సి రోడ్ కల్పించాలని ఎమ్మెల్యే కు వినతి.పత్రం.



**గుమ్మలక్ష్మీపురం మార్చి 8 పెన్ పవర్.** దుమ్మంగి పంచాయతీ. కొరడగూడ గ్రామస్తులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని, తమ గ్రామానికి సి.సి రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ విప్ %డ% కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక. జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వటం జరిగింది.

ఈ మేరకు గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో సి.సి రోడ్డు లేక వర్షాకాలంలో కొన్ని ఇబ్బందులకు గురవుతున్నామని తెలియజేసారు. అదేవిదంగా

ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకుని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు.

## ఇల్లు పనులు పరిశీలించిన వర్క్ ఇన్స్పెక్టర్ జి. రమేష్.



**గుమలక్ష్మీపురం 08, మార్చి పెన్ పవర్.**

బాలేసు పంచాయతీ. బాలేసు గూడ గ్రామంలో శనివారం నాడు హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ జి.రమేష్ పరిశీలించరు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదేశాల 2024. 25 సంవత్సరం లో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన హౌసింగ్ పథకం కింద పి.టి.జి లకు ఇచ్చినటువంటి ఇళ్లను సకాలం లో పూర్తి చెయ్యాలని లబ్ధిదారులకు సూచించారు.అంతే కాకుండా ఇల్లు పనులు ఎంతవరకు చేసారు అన్నది ఆయన పరిశీలించారు . అలాగే సకాలంలో పనులు పూర్తి చేసి హౌసింగ్ బిల్లును అకౌంట్ లో జమ చేయ్యించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన బెహరా భాస్కరరావు



**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 8 :** జీవీఎంసీ 92వ వార్డు, ఎస్సీ, బీసీ కాలనీలో నివాసం ఉంటున్న నేతిపూడి అరుణ్ కుమార్ ఇటీవల కరెంట్ షాక్ తగిలి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నందువలన వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కర రావు పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బెహరాతో పాటు 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామినాయుడు, కంపర కోటీశ్వరరావు, మల్లేటి భీమయ్య, ఎద్దు దేవుళ్ళు, కంపర వెంకటరమణ, గొడ్డు నాగరాజు, బలిరెడ్డి శ్రీను, అట్టా శంకర్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కింగ్ జార్జ్ ఆసుపత్రి లో మహిళా దినోత్సవ వేడుకలు





ప్రతి మహిళల ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ చూపాలి

గౌరవ అతిథులుగా ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి,

కే.జీ.హెచ్ సూపర్డెంట్ డాక్టర్ పి.శివానంద

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 8 :**కింగ్ జార్జ్ ఆసుపత్రి మెడికల్ ఆంకాలజీ విభా గంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశాఖ నగర పోలీస్ కమిషనర్ సతీమణి సువ బాగ్చి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సి.ఎస్.ఆర్. క్యాన్సర్ బ్లాకులో మెడికల్ ఆంకాలజీ విభాగధి పతి డాక్టర్ కె.శిల్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఆంధ్ర మెడి కల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదే వి,కేజీ హెచ్ సూపర్డెంట్ డాక్టర్ పి. శివానంద పాల్గొన్నా రు. ఈ సందర్భంగానే ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రతి ఇల్లు ఆనందమయం గా, ఆరోగ్యంగా ఉండాలంటే మహిళ యొక్క పాత్ర ఎంతో కీలకమని, ఝాన్సీ లక్ష్మీబాయి ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ అభి వృద్ధికి కృషి చేయాలి అన్నారు. మహిళలు క్యా న్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉంటూ ముం దస్తు జాగ్రత్తలు పాటించాలని, విధిగా ఏడాది ఒకసారి వైద్య పరీక్షలు చేసు కోవాలని కోరారు. గౌరవ అతిథులుగా హాజరైన వారు మాట్లాడు తూ ప్రతి మహిళల ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన అంశాలపై కేజీహెచ్ లో ఉచిత వైద్య సేవలు అందించే దిశగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగానే మెడికల్ ఆంకాల జీ విభాగంలో క్యాన్సర్ వార్డు లో చికిత్స పొందు తున్న రోగులు, వారి పిల్లల ను కలిసి వారికి బొమ్మలు బహుమతులుగా అందించారు.ఈ సందర్భంగా క్యాన్సర్ వైద్య సేవ నిమిత్తం కే.జీ హెచ్ కి వచ్చిన వారికి సకా లంలో స్పందించి మెరుగైన వైద్యం అందిస్తున్న మెడికల్ ఆంకా లజీ విభాగాధిపతి డాక్టర్ కే శిల్పను సేవలను ప్రశంసించారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆసు పత్రి సూపర్డెంట్ డాక్టర్ పి. శివానంద ముఖ్య అతిథి సువ బాగ్చి తో పాటు ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి, మెడికల్ ఆంకాలజీ విభాగధిపతి డాక్టర్ కె. శిల్పను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ జి. వాసవి లత, డి.సి.ఐ.ఎస్.ఆర్.ఎమ్.ఓ మెహ ర్, గ్రేడ్ వన్ నర్సింగ్ సూపర్డెంట్ పద్మావతి, ఆ యా విభాగానికి చెందిన నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముక్కలు చేయడమే కమ్యూనిస్టుల విధానం:ఆదివాసీ జెఎసి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 8 :**ముక్కలు చేయడమే కమ్యూనిస్టుల విధానమని,ఆవిధంగానే ఆదివాసీ ఉద్యమాలను ముక్కలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఎసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.కమ్యూనిస్టుపార్టీని ముక్కలు చేసినట్లు ఆదివాసీ ఉద్యమాన్ని ముక్కలు చేయడానికి కమ్యూనిస్టులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని,గిరిజనేతరుడైన రొబ్బి శంకర్రావు ఆదివాసీ చట్టాలకు వ్యతిరేకంగా హైకోర్టు జడ్జికి వ్రాసిన లేఖకు వ్యతిరేకంగా ఆదివాసీ జెఏసి పాడేరు గిరిజన ఉద్యోగుల భవన్ వేదికగా 2019 డిసెంబర్ 16న రామరావుదొర కన్వీనర్ గా జిల్లా కమిటీ ఏర్పడింది.2021 జూన్ 14న పాడేరు శ్రీకృష్ణపురం హైస్కూల్ లో చెండా ఎలీయ రాష్ట్ర చైర్మన్ గా రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.6 నెలల కాలంలోపే చెండా ఏలియా రాజీనామా చేసారు.2023 ఏప్రిల్ 16వ తారీఖున డాక్టర్. బాబురావు నాయుడు రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికయ్యారు.ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేని రామారావుదొర ని జిల్లా కన్వీనర్ గా, చెండా ఎలీయా, బాబురావు నాయుడులను రాష్ట్ర చైర్మన్ లను ఎన్నుకోవడం ఆదివాసి జెఎసి చేసిన తప్పుగా కమ్యూనిస్టు పార్టీలు భావించడం ఎంత వరకు సమంజసమని, పెద్దన్న పాత్ర పోషించిలనే ఆలోచనలతో ఉన్న కమ్యూనిస్టు పార్టీ 1964,1967 లలో, ఆ తర్వాత ముక్కలు ముక్కలుగా విడగొట్టబడింది.ఆ విధంగానే ఆదివాసీ ఉద్యమాలను ముక్కలు చేయాలని ఉద్దేశంతో కమ్యూనిస్టుపార్టీలు ఉన్నాయి.కమ్యూనిస్ట్ లతో పాటు కొంతమంది ఆదివాసీ జెఏసిని ఉపయోగించికొని దందాలు చేద్దామనుకొన్న వారికి ఆ అవకాశం జెఎసి ఇవ్వలేదు,దాంతో వారు బయటకు వెళ్లి ఆదివాసీ జెఏసిని విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం.దొంగలు దొంగ దొంగ అన్నట్లు ఉంది కోటి రూపాయల వసూలు,ఆదివాసీ ఆత్మ గౌరవ సభ జరిగే సమయంలో అందరూ కలిసే ఉన్నామని,చందాలు ఎంత వసూలు అయ్యాయో రివ్యూ మీటింగ్ లో చెప్పడం జరిగింది.కమ్యూనిస్ట్ పార్టీలు జాతీయ పార్టీలు కదా,ఇక్కడ ఆదివాసీ జెఏసితో పనేంటి,ఆదివాసీ జెఏసి ఏర్పడిన తర్వాత సిపిఎం అనుబంధ సంఘమైన గిరిజన సంఘం ఆదివాసీ గిరిజన సంఘం అయ్యింది ఎందుకు,అదే సిపిఎం అనుబంధ సంఘమైనా యూటిఎఫ్ అర్థిక సహాయంతో చేబ్రోలు లీలా ప్రసాద్ జిఓ నెం 3 మీద కోర్ట్ కు వెళ్ళడం నిజం కాదా, అదే జిఓ 3 పునరుద్ధరించాలని అదే సిపిఎం పార్టీ అనుబంధ సంఘమైన ఆదివాసీ గిరిజన సంఘం ఇక్కడ పోరాటం చేయడం సిపిఎం ద్వంద్వ వైఖరి కాదా,కమ్యూనిస్ట్ పార్టీ కి చెందిన గిరిజనేతరులు దగ్గర ఏజెన్సీలో భూబదాలయింపు నిషేధచట్టానికి వ్యతిరేకంగా ఆదివాసీల భూములు ఆక్రమించుకొన్నారు.కమ్యూనిస్ట్ పార్టీ ఏజెన్సీ జిల్లా కమిటీలకు ఒక విధానం, రాష్ట్ర,కేంద్ర కమిటీలది మరో విధానమని,కమ్యూనిస్టు వర్గ దృక్పథం ప్రకారం ధనిక,పేద వర్గాలు,ఆ పేదవర్గాన్ని అమాయక ఆదివాసీ ప్రాంతాల్లోకి తీసుకొచ్చింది కమ్యూనిస్టు పార్టీ,వారే ఇపుడు ఆదివాసీ హక్కులు, చట్టాలను ఉల్లంఘిస్తున్నారని, జెఏసి జిల్లా కమిటీ సభ్యుడు పాంగి అంజీరావు తో కలిసి తీవ్రంగా ఆరోపించారు.

## విజయలక్ష్మి కి ట్రైల్ బ్లేజర్ ఉమెన్ ఎక్స్ లెన్స్ అవార్డు



**అరకులోయ పెన్ పవర్ 8 :**ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం అంతర్జాతీయ మహిళా దినోత్సవము వేడుకలు లో భాగంగా విశాఖపట్నం దస్పల్లా మైత్రీ సభా ప్రాంగణం లో అతిధులు వాస్తు రత్నభూషణ్ డాక్టర్ పట్నాయిక్ నారాయణమూర్తి, సామాజిక కార్యకర్త, రచయిత్రి జాలాది విజయ, ఫిల్మ్ మేకర్ ఎ.యమ్.ప్రసాద్, ప్రముఖ దర్శకుడు డాక్టర్ మణి భూషణ్ కుమార్ చేతుల మీదుగా జ్ఞాపికను, ధృవపత్రాన్ని వై విజయలక్ష్మి కి అందజేసి ఘనంగా సత్కరించారు. రెండు దశాబ్దాలకు పైగా యోగా, పర్యావరణ,రంగాలలో విజయలక్ష్మి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ వై విజయలక్ష్మి మాట్లాడుతూ సనాతన హైందవ ధర్మములోని వృక్షో రక్షతి రక్షితః, ధర్మో రక్షతి రక్షితః సూత్రాలను తమ సంస్థల ద్వారా పాటిస్తూ అందరితో పాటింపజేస్తున్నామని, పర్యావరణ పరిరక్షణ, ధర్మ రక్షణ లో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. విజయలక్ష్మి కు అవార్డు రావడము పట్ల పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. గాయకుడు, సామాజిక కార్యకర్త దేవీ శ్రీ, జియో, సిమ్ స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకుడు బొబ్బిలి రామకృష్ణ, నేషనల్ ట్రైనర్ జీవన జ్యోతి, డాక్టర్ షాలిని, సీనియర్ జర్నలిస్టులు నేమాలి హేమ సుందర్, శారద, రచయిత్రి శ్రేయమంజిరి, రేడియో జాకీ హేమలత, తదితరులు పాల్గొన్నారు. విజయలక్ష్మి కి అవార్డు రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం

- జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్
- గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 8:** పిఠాపురం చిత్రాడ లో ఈనెల 14వ తారీఖున నిర్వహిస్తున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు జనసైనికులు, అభిమానులు తరలివచ్చి ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పిఠాపురంలో మార్చి 14వ తేదీన నిర్వహిస్తున్న ఆవిర్భావ సభకు అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనేలా పార్టీ నాయకులు సన్నద్ధం అవ్వాలని సూచించారు. జనసేన పార్టీని 2014 సంవత్సరం మార్చి 14వ తేదీన జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిర్భవించారని, హైదరాబాదు నగరం మాదాపూర్ ప్రాంతంలోని హైటెక్ సిటీ సమీపంలో నోవాటెల్ భవనంలో సభ నిర్వహించి జనసేన పార్టీని స్థాపిస్తున్నానని అప్పట్లో ప్రకటించారు. జనసేన పార్టీ 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆవిర్భావ సభకు తరలిరావాలని తెలిపారు.

# శృంగవరం శ్రీలక్ష్మీప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ పరిశ్రమ వద్ద ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు....





- ముఖ్య అతిథులుగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర.....
- తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ......
- నాతవరం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ.....
- కోట నందూరు మాజీ ఎంపీపీ దొంతులూరి చిరంజీవి....

**నాతవరం పెన్ పవర్ (మార్చి 08):** స్త్రీ ఒక తల్లిగా,ఒక చెల్లిగా,కూతురుగా,భార్య గా అన్నింటికీ మించి ఓ పోరాట యోధురాలని శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ అధినేత,టిడిపి యువనేత వెలగా వెంకటకృష్ణారావు అన్నారు. శనివారం మండలంలో గల శృంగవరం గ్రామంలో శ్రీలక్ష్మీప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ అధినేత, టీడీపీ సీనియర్ నాయకులు వెలగా వెంకట గంగాధర రంగనాయకులు,టీడీపీ యువనేత వెలగా వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోటనందూరు మాజీ ఎంపీపీ దొంతులూరి చిరంజీవి రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ పరిశ్రమలో పనిచేస్తున్న మహిళల మధ్య కేక్ కట్ చేసి,మహిళా మణులకు పుష్పగుచ్ఛం ఇచ్చి,సాలువ కప్పి ఘనంగా సన్మానించి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ అధినేత వెలగ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ స్త్రీ ఒక తల్లిగా,ఒక చెల్లిగా,కూతురుగా,భార్య గా అన్నింటికీ మించి ఓ పోరాట యోధురాలని,శక్తి యుక్తులు కలిగిన పోరాట నారీమణీ అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ జాతీయస్థాయిలోనూ అంతర్జాతీయ స్థాయిలోనూ మహిళలు అనేక రంగాలలో ఉన్నత స్థితికి వెళ్లడం జరిగిందని, మిగతా దేశాల కన్నా మన దేశంలో పటిష్టమైన కుటుంబ వ్యవస్థ ఉందని, ఆ కుటుంబ వ్యవస్థని సక్రమంగా నిర్వహిస్తున్నది మహిళలేనని వారు కొనియాడారు. శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ పరిశ్రమ వల్ల నాతవరం మండలానికి చెందిన సుమారు 500 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారన్నారు.22 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో గల మహిళలకు ఉపాధి ఇస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.అంతేకాకుండా ఈ ప్రాంతంలో మహిళా దినోత్సవం జరుపుకోవడం హర్షణీయమని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా హుకుంపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం... వేడుకలు





**హుకుంపేట పెన్ పవర్ మార్చ్ 08** హుకుంపేట మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సర్పంచ్ పూర్ణిమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం హాజరయ్యారు ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో ఉద్యోగ రంగంలో రాజకీయ రంగంలో వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని, ఈనాటికి మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీ ని స్తున్నారని ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే చేతులు మీదుగా ఉత్తమ ఉద్యోగులు కు సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హుకుంపేట మండలం ఎమ్మార్వో ప్రకాష్, సీఐ సన్యాసినాయుడు, హుకుంపేట డాక్టర్ సౌజన్య,ఉప్ప డాక్టర్ రేఖ, ట్రైబల్ వెల్ఫేర్ %ణణ% రజిని, వైస్ ఎంపీపీ ప్రియాంక, హుకుంపేట మండలం మహిళా ఉద్యోగులు, హుకుంపేట మహిళా ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం అవ్వడానికి ఎంతగానో కృషి చేసిన హుకుంపేట మహిళా ఉద్యోగులు రమ్య, రత్నకుమారి, శాంతి, సత్యవతి, పార్వతి అందరికీ హుకుంపేట సర్పంచి పూర్ణిమ కృతజ్ఞతలు తెలియజేశారు..అలాగే ఈ కార్యక్రమం కి విచ్చేసిన మహిళా ఉద్యోగులు కు, ప్రజా ప్రతినిధులు అందరికి ధన్యవాదములు తెలిపారు..

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 8 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## జీకే వీధి మండల కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





- ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మానం
- ఐసిడిఎస్ ఉద్యోగులకు ఘనంగా సన్మానించిన ఎంపీపీ

**గూడెం కొత్త వీధి, పెన్ పవర్ మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జీకే వీధి వారి పరిధిలో సిడిపిఓ ఏ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మొదట సీఎం చంద్రబాబు నాయుడు యొక్క ప్రసంగాన్ని ఆలకించారు. అనంతరం సిడిపిఓ ఏ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారని, మొట్టమొదట 1911వ సంవత్సరం ఆస్ట్రేలియా డెన్మార్క్ జర్మనీ స్విజర్లాండ్ దేశంలో నిర్వహించారని, మొదట్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శ్రామిక మహిళా దినోత్సవం గా పిలిచేవారని, 1975 వ సంవత్సరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి అధికారికంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు అని సిడిపిఓ లక్ష్మీదేవి తెలిపారు. అనంతరం ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ విద్య,వైద్యం, వ్యాపార,రాజకీయ,క్రీడలు నటన,టెక్నాలజీ,బ్యాంకింగ్, హెల్త్ కేర్, అంతరిక్షం ఇంటి బాధ్యతలతో సహా పలు రంగాలలో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. రంగం ఏదైనా కష్టం ఎంతైనా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. అప్పుడే సమాజంలో హెూదా ఉంటుందని సూచించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిడిఎస్ సిడిపిఓ, ఇతర ఉద్యోగులు ఎంపీటీసీ బోయిన కుమారిని, ఎంపీటీసీలు రాజులమ్మ, కిల్లో ఈశ్వరమ్మలను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ బోయిన కుమారి ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవిని, సూపర్వైజర్లను సన్మానించారు. అలాగే వృత్తిరీత్యా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ బాగా సేవలను అందిస్తున్నటువంటి పలువురు అంగన్వాడీ కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు డి.వలసమ్మ,కే. రామలక్ష్మి, డి.మోహిని, డి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కరోనా కాల కార్మికుల వేతనం ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

విమ్స్ హాస్పటల్ కార్మికుల జీతం ఈఎస్ఐ పీఎఫ్,సమస్య పరిష్కరించాలి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 8:**విమ్స్ హాస్పిటల్ కాంట్రాక్ట్ శానిటేషన్ కార్మికుల ఆధ్వర్యంలో శనివారం విమ్స్ మెయిన్ గేటు వద్ద ధర్నాచేపట్టారు.ధర్నాను ఉద్దేశించి ప్రభుత్వ హాస్పిటల్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.వెంకటరావు మాట్లాడుతూ మొదటి కరోనాలో అమలు చేసిన 16000/- జీతం,రెండవ కరోనా సమయం 42 రోజులకి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం ఏ వన్ కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం 6,475/- రూపాయలు మాత్రమే చెల్లించడం అన్యాయమని తక్షణం రెండవ కరోనా కాల జీతం అమలు చేయాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా కనీస వేతనం 26,000/- కు రాష్ట్ర ప్రభుత్వం పెంచాలని చాలీ,చాలని జీతాలతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఆరిలోవ సిఐటియు నాయకులు నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ శానిటేషన్ కార్మికులపై పని భారం ఎక్కువగా ఉందని అదనమైన కార్మికులను నియమించి పని భారం తగ్గించాలని కోరారు. తక్కువ మందితో ఎక్కువ పని చేయించడం వలన శానిటేషన్ కార్మికులు అనారోగ్యం పాలు అవుతున్నారని వేల రూపాయలు వైద్యానికి ఖర్చు చేయవలసి వస్తుందని విమర్శించారు. పేరుకి ఈఎస్ఐ కడుతున్న ఈ రోజుకి ఈఎస్ఐ పేపర్లు ఇవ్వలేదని అన్నారు.జీతం,పీఎఫ్, ఈఎస్ఐ అడిగితే కాంట్రాక్టర్లు కార్మికులను వేధిస్తున్నారని అన్నారు. సెక్యూరిటీ కాంట్రాక్టర్ యూనియన్ లో ఉంటే ఉద్యోగం తీసేస్తామని తప్పుడు ఆరోపణతో సెక్యూరిటీ గార్డులను సూపర్వైజర్ల ద్వారా బెదిరించి ఉద్యోగాలు నిలుపుదల చేస్తున్నారని ఇది సరికాదని అన్నారు. తక్షణం తొలగించిన సెక్యూరిటీ గార్డ్ తిరుపతిని విధులలోకి తీసుకోవాలని అన్నారు. థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ తీసుకున్నప్పుడు టెండర్ నోటిఫికేషన్లోనే కార్మికులకి కార్మిక చట్టాలన్నీ అమలు చేయాలని ఉందని దానిని ఏ ఒక్క కాంట్రాక్టర్ అమలు చేయటం లేదని విమర్శించారు. తక్షణం కార్మిక చట్టాలు అమలు చేయకుండా వేధిస్తున్న సెక్యూరిటీ కాంట్రాక్టర్ ని విమ్స్ డైరెక్టర్ ఎంక్వైరీ చేసి ఆ కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విమ్స్ హాస్పటల్ కాంట్రాక్ట్ శానిటేషన్ కార్మికుల అధ్యక్ష,కార్యదర్శులు సిహెచ్.పార్వతి, వై.కనకరాజు, నగేష్, భాస్కర్ రావు తో పాటు శానిటేషన్ కార్మికులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## అలీ,శివాజీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం వేడుకలు.




**అరకులోయ పెన్ పవర్ 8:**పోలీసుల ఆధ్వర్యంలో అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సినీ ప్రముఖులు అలీ శివాజీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అరుకు సీఐ ఆధ్వర్యంలో తెలుగు సినీ పరిశ్రమ సినీ నటులు శివాజీ, ఆలీ మహిళా పోలీసులు 500 మంది విద్యార్థులతో అరకు పోలీస్ స్టేషన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వరకు ర్యాలీగా ప్రముఖ సినీ నటులు శివాజీ, ఆలీ పాల్గొన్నారని సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమాగిరి ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళా దినోత్సవంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహిళలు గంజాయికు దూరంగా ఉండాలని ఆంధ్ర ఊటీ కలిగిన అరకులోయలో మైదాన ప్రాంతం నుండి గంజాయి స్మగ్లర్లు వచ్చి ఇక్కడ అమేకులైన గిరిజనుల చేత గంజాయి రవాణా చేయడం పండించడం ఇలా చేయడం వల్ల గిరిజనులు చాలామంది తమ జీవితాలు నాశనం చేసుకుని జైలు ఫాలో అవుతున్నారు. మీరంతా గంజాయికు దూరంగా ఉండాలని అల్లూరి జిల్లా పోలీసులకు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరకు ఎస్సై జి.గోపాల్ రావు, పోలీస్ సిబ్బంది, మహిళలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిరియాల సేకరణకు వెదురు తాపలే గతి- జారిపడితే అంతే సంగతి







అల్యూమినియం నిచ్చెనలు సబ్సిడీ ధరకు అందించాలని కోరుతున్న రైతులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 8:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో రైతులు ఉద్యానవన పంటలపై ఆధారపడి జీవిస్తున్నారు. కాఫీ తోటలకు నీడను ఇచ్చే సిల్వర్ చెట్లకు, ఇతర వృక్షాలకు కాఫీ రైతులు మిరియాల మొక్కలను ఎక్కించి మిరియాల సాగును చేపడుతున్నారు. అయితే అతి పొడవుగా ఉన్న సిల్వర్ చెట్లు, ఇతర భారీ వృక్షాలపైకి మిరియాల చెట్లు ఎగబాకి కాపు కాస్తాయి. మిరియాల సేకరణకు రైతులు చెట్ల పైకి ఎక్కి మిరియాలను సేకరించాల్సి వస్తుంది. రైతులు మిరియాల సేకరణకు వెదురు తాపలను నిచ్చెనలుగా ఉపయోగించి మిరియాలు సేకరిస్తారు. కొంతమంది తాపలను వాడి వాటిని చెట్లకు కట్టి వాటి పైన ఎక్కి మిరియాలు సేకరిస్తూ ఉంటారు. అయితే వెదురు కర్ర కావటంతో కొన్ని సమయాలలో కర్ర విరిగి ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి. మిరియాల సేకరణకు చెట్ల నుండి క్రిందపడి క్షతగాత్రులు అయిన సంఘటనలు కూడా అనేకం గిరిజన ప్రాంతంలో ఉన్నాయి. కావున పాడేరు ఐటీడీఏ వారు జిల్లా కలెక్టర్ వారు మిరియాల రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, మిరియాల సేకరణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటం కొరకు సంబంధిత శాఖ అధికారులు, రైతులకు సబ్సిడీ ద్వారా అల్యూమినియం నిచ్చెనలు సప్లై చేయాలని పలువురు గిరిజన మిరియాల రైతులు కోరుతున్నారు.

## వృద్ధురాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన వైసిపి దొడ్డి కిరణ్



**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 8 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా డికే ఫౌండేషన్ చైర్మన్ మరియు విశాఖ జిల్లా వై. ఎస్.ఆర్.సీ.పి యువజన విభాగా అధ్యక్షులు దొడ్డి కిరణ్ 89వ వార్డ్ చంద్రనగర్ కి చెందిన హిమంది సత్యవతి అనే వృద్ధ మహిళకి నిత్యావసర సరుకులు, మరియు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమానికి పి.తులసి, ఎస్ గణేష్ బాబు, వర్మ, రాము తదితర్లు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో మహిళల పాత్ర పెరుగుతుంది






- మహిళల భద్రత కు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది.
- మహిళలు, బాలికల సాధికారత, హక్కులు కోసం మాట్లాడవలసిన అవసరం ఉంది
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వికలాంగులు %డ% సీనియర్ సిటిజన్ సంక్షేమశాఖ మరియు
- జిల్లా ఇంచార్జి మంత్రి డా.డోలబాల వీరాంజనే య స్వామి

**స్టాఫ్ రిపోర్టర్ ,పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 8. :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రా ధాన్యమిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శా ఖ, వికలాంగులు %డ% సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ మాత్యులు మరియు జిల్లా ఇంచార్జి మం త్రి డా.డోల బాల వీరాంజనేయ స్వామి అన్నా రు. శనివారం ఉదయం స్థానిక ఉడా చిల్డ్రన్ ఏరీనాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోల బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళాదినోత్సవ సందర్భంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో విజయాలను సాధించిన మహిళలను గుర్తించి వారిని గౌరవిం చి, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందడాని కి ప్రోత్సహించాలన్నారు. మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత గురించి చర్చించవల సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆడపిల్లల కు ఆస్తిలో సమాన హక్కు, విద్య, వృత్తి ఉద్యోగ రంగాలలో మహిళలు పురుషులతో సమానం గా ఉన్నత విజయాలు సాధిస్తున్నారన్నారు. ప్ర భుత్వం ఇళ్ల పట్టాలను మహిళల పేరునే మం జూరు చేయడం జరుగుతుందన్నారు. మహిళ ల సంరక్షణకు అనేక చట్టాలు వచ్చాయని, వారి పై దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళల ఆర్థిక స్వావలం బన చేకూర్చుకునేందుకు షియో ఆటోలను, ద్విచక్ర వాహనాలను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. సంపాదనలో పురుషులతో సమా నంగా మహిళలు ఉన్నారని మంత్రి తెలిపారు. మహిళల భద్రత కు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రా ధాన్యత ఇస్తోందని, మహిళల భద్రత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శక్తి యాప్ ను ప్రారంభిస్తున్నారని మంత్రి అన్నారు. మహి ళల ఆర్థిక అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని తెలిపారు. ఆన్లైన్ అమ్మకాల్లో రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాలు లిం కా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించబోతుందని ఇన్చార్జి మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఇంత పెద్ద స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక జరుపుకోవడం శుభ పరిణామం అన్నా రు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థితికి చేరేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహా య సహకారాలు అందిస్తుందని తెలిపారు. మ హిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేప డుతుందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ద్వారా ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా స్థిరపడాలన్నారు. మహిళలకు అనేక పథకాలను అందజేయడం జరుగుతుందని అదేవిధంగా బ్యాంకు లింకేజీ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన డి.ఆర్.డి.ఏ ద్వారా ద్వారా 153 సె ల్ఫ్ హెల్ప్ గ్రూపులకు, ఎం.ఈ.పి.ఎం.ఎ ద్వా రా1469 సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల మహిళలకు నేడు ఆస్తులు పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు. జిల్లా లో రేపిడో ద్వారా 200 మహిళలు ఉపాధి కల్పిస్తున్నామని, మహిళలకు సెక్యూరి టీ పరంగా మరియు సేఫ్టీ పరంగా ఎంతో ప్రాధా న్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరని ఈ సంద ర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. భీమిలిపట్నం శాస నసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లా డుతూ మహిళ లేకుండా రోజు పూర్తి కాదని, పురాణాలు, చరిత్ర లో మహిళకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎంతో మంది మహిళలు సమాజం లో ఆదర్శవంతంగా ఉన్నారని, మహిళకు అన్ని రంగాలలో స్వర్గీయ ఎన్ టి రామారావు సమాన ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. గాజువాక శాస నసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్వ యం సహాయక బృందాల ద్వారా మహిళలు వారి కాళ్ళ పై వారు నిలబడే విధంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నా రని తెలిపారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు మాట్లాడు తూ అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు పని చేస్తున్నారని తెలిపారు. విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడు తూ అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు పని చేస్తున్నారని, దేశ రక్షణ లో మహిళలు ముందుంటున్నారన్నారు. పోలీస్ విభాగంలోను మహిళా సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. మహిళల భద్రత కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, మహిళకు ఏ సమస్య ఉన్న నా వ్యక్తిగత నెంబర్ కు ఫోన్ చేయవచ్చని చెప్పారు. ప్రస్తుతం ఆన్లైన్ మోసాలకు మహిళలు ఎక్కువగా గురవుతు న్నారు. మోసాలను గుర్తించి మహిళలు భయం వదిలి పోలీసుల వద్దకు రావాలి. మీ వ్యక్తిగత విషయాలు గోప్యంగా ఉంచి విచారణ చేస్తా మని అన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలన్నారు. ముందుగా అంతర్జా తీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. అనంత రం కళాకారులు, చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు చెక్కులను పంపిణీ చేశారు. తదుపరి వ్యాసరచన పోటీలు, క్రీడలు వివిధ అంశాలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మరియు మెమెంటోలను అందజేశా రు. వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించా రు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చి న్నారులకు మెమెంటోలను బహుకరించారు. అదేవిధంగా కార్యక్రమ ప్రాంగణంలో మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. చివరగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులలో లబ్ధిదారులకు రాపిడో స్కూటర్లను, ఆటోలను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు శాసనసభ్యు లు రామకృష్ణబాబు, సహకార ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గండి బాబ్జి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎం.రామలక్ష్మి రాధా, మహిళా శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జి చిన్మయిదేవి, విశాఖ జిల్లా సమాఖ్య అధ్యక్షులు వై గంగాభవాని, జిల్లా సమైక్య సెక్రెటరీ పి సూర మ్మ, ఇతర జిల్లా అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు ఆడ పిల్లలను ప్రోత్సహించాలి







**మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట**

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**పాడేరు, పెన్ పవర్ మార్చి 08.** అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం లో తల్లిదండ్రులు ఆడ పిల్లలను అన్ని రంగాల వైపు ప్రోత్సహించాలని, వారు సమాజంలో తలెత్తుకుని తిరిగేలా సపోర్ట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ సూచించారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవ స్థానిక వి.ఆర్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగాయి. వేడుకలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయని, మహిళలు చైతన్యవంతం కావాలని సూచించారు, ప్రతి ఒక్కరూ ఒక్క మహిలనైనా అభివృద్ధి చేయాలనే సంకల్పం చేపట్టాలన్నారు. స్త్రీ ఒక శక్తి మాత్రమే కాదని క్రమశిక్షణకు మారు పేరని కొనియాడారు. 1813.లో ప్రపంచ యుద్ధం తరువాత మహిళలందరూ యుద్ధం వద్దనే నినాదంతో బయటకు వచ్చారని, దానికి గుర్తుగా ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేసారు. ఆడ పిల్లను యుక్త వయసు వచ్చాక పెళ్లి చేసి పంపించాలన్న ఆలోచన నుండి ప్రతి ఒక్కరూ బయట పడాలని, వారి రక్షణ బాధ్యత సమాజం తీసుకోవాలని సూచించారు. పనిచేసే చోట మహిళా ఉద్యోగులు వేధింపులకు గురైతే మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్కు ఫోన్ చేయాలని సూచించారు. సఖీ కేంద్రం, వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో సమాజంలో మహిళలు, బాలికలు మానసిక, శారీరక హింసలకు గురైతే వెంటనే సంప్రదించాలని, వారికి అవసరమైన సహకారం లభిస్తుందని చెప్పారు. మహిళాభ్యున్నతి కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నది అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పెర్సన్ జే.సుభద్ర మాట్లాడుతూ, మహిళలను ఎప్పుడూ చిన్న చూపు చూడరాదని, అన్ని రంగాలలో మగవారికి దీటుగా వారు విధులు నిర్వహిస్తున్న విషయం గుర్తించాలని కోరారు. గిరిజనులలో బాల్య వివాహాలు మాట మాయం కావాలన్నారు. జిల్లా ఎస్పీ సుమిత్ బర్దర్ మాట్లాడుతూ, ఏజెన్సీలో మావోయిస్టుల కార్యక్రమాలను మహిళలు అధిగమించాలని, వారి వలన ఇబ్బందులుంటే పోలీసు దృష్టికి తీసుకురావాలని వారి పిల్లలను చదువు వైపు దృష్టి మరల్చాలని తెలిపారు. మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించడం జరిగిందని గుర్తు చేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపుని (డ్వాక్రా సంఘాలు) పెట్టి పొదుపు నేర్పించి వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడేటట్లు చేశారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని పలువురు మహిళలకు ప్రోత్సాహకాలు, పురస్కారాలు అందజేశారు.

(790 మంది సభ్యులకు రూ. 5,05,000) లు స్త్రీ నిధి రుణాలు అందజేశారు.

(1644 సంఘాలలోని 18,084 మంది సభ్యులకు రూ. 57,89,00,000) లు బ్యాంక్ లింకేజి కల్పించారు.

8 సంఘాలలోని 13 మంది సభ్యులకు రూ.39,00,000 లు ఉన్నతి రుణాలు అందజేశారు.

ఐదుగురు మహిళలకు నారీ శక్తి కింద రూ.8,00,000లు అందజేశారు.

పిఎంఈపి కింద ఇద్దరు మహిళలకు రూ.5,00,000 లు అందజేసారు. ముందుగా అతిథులను మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అదేవిధంగా వివిధ రంగాలలో సేవలు అందించిన సుమారు 90 మంది మహిళలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి ప్రసంగాన్ని మహిళలు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ, ఏ.ఎస్పీ ధీరజ్, డిఆర్ఓ. కే.పద్మలత, ఐసిడిఎస్ పి.డిఎస్.సూర్య లక్ష్మి, ట్రైకార్ సభ్యులు, లీడ్ బ్యాంకు మేనేజర్ మోతు నాయుడు, స్థానిక ఎంపిటిసి, సర్పంచ్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీడి పిక్కలకు మద్దతు ధరగా కేజీ ఒక్కంటికి రూ.200 ఇవ్వాలి.......

- ఆర్.బి.కె.ల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.......
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు.......





**నాతవరం పెన్ పవర్ (మార్చ్ 08) :** జీడిపిక్కలకు మద్దతు ధరగా కేజీ ఒక్కంటికి 200 రూపాయలు ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలో గల ఉటమళ్ళ, తాళ్లపాలెం గ్రామాల్లో సిపిఎం పార్టీ బృందం జీడిమామిడి తోటలను పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం వరి, చెరకు, పత్తి మొదలగు పంటలకు మద్దతు ధర ప్రకటిస్తుంది, కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం లేదని ఆయన అన్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించడంలేదని, ధర కూడా నిలకడగా ఉండదని, జీడిపిక్కల పంట సమయంలో వ్యాపారులు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారన్నారు.. వ్యాపారుల చేతికి జీడిపిక్కలు చేరిన తరువాత అమాంతంగా జీడి ధర పెరుగుతుందని, రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్టపోతున్నారని అన్నారు. జీడి పిక్కల ధర ప్రభుత్వ శాస్త్రీయం నిర్ణయించి అమలుచేయకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, జీడి రైతులను మోసగిస్తున్నారన్నారు. ప్రస్తుతం 80 కేజీల జీడి పిక్కల బస్తాకు వ్యాపారులు రూ. 8,000 మాత్రమే చెల్లిస్తున్నారని,. దీంతో జీడి రైతులు వ్యాపారుల చేతిలో దోపిడీకి గురి అవుతున్నారన్నారు.. జీడిపప్పు బస్తా (80కేజీలు) పిక్కలకు 22 కేజీలు పప్పు వస్తుంది. మరో 3 కేజీలు ముక్కలు, తొక్కలు ఒక బస్తాకు 50 కేజీలు వస్తున్నాయని, దీని ప్రకారం ప్రస్తుత మార్కెట్లో ధరల ప్రకారం సుమారు బస్తాకు రూ.19,400 ఆదాయం వ్యాపారులకు వస్తుంది. ప్రోసెసింగ్ ఖర్చు బస్తాకు రూ.2,000 లు రైతుకు చెల్లించే రూ.16,000 లు కలిపి మొత్తం రూ.18,000 ఖర్చులకు పోగా ఒక బస్తాకు రూ.1900 వ్యాపారులకు మిగులుతుంది. మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకొని జీడి రైతులకు న్యాయమైన ధర చెల్లించి, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతున్నామని ఆయన అన్నారు. మన దేశంలో జీడి సాగులో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని, అనకాపల్లి జిల్లాలో 70వేల ఎకరాల్లో జీడి సాగు చేస్తున్నారన్నారు. సుమారు 80వేల మందికి పైగా రైతులు ఈ పంటపై ఆధారపడి జీవిస్తున్నారని, 25వేల మెట్రిక్ టన్నులు జీడి పిక్కలు ఉత్పత్తి జరుగుతుందని,. నాన్యాల్ గిరిజన, తీర ప్రాంతంలో నీటి వనరులు లేని మెట్ట ప్రాంతంలో జీడి పంట ప్రధానమైన వాణిజ్య సాగుగా రైతులు భావిస్తున్నారన్నారు.. జీడి పంట విస్తరణ, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. జీడి రైతుల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, వ్యాపారుల దయాదాక్షిణ్యాలకు వదలకుండా జీడి పిక్కల గిట్టుబాటు ధర, మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, భాస్కర్ రావు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

నిష్ణాతులైన మహిళలను సత్కరించిన బిజెపి కన్వీనర్ డా. కె.ఎన్.ఆర్



**గాజువాక పెన్ పవర్, మార్చి 08**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాత కర్నవానిపాలెం బిజెపి కార్యాలయంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ దేశ ప్రగతిలో మహిళలే కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. రాష్ట్రపతి హోదాలో ద్రౌపది ముర్ము విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మహిళాభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. సన్మాన%శీ% పొందిన వారిలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత కృష్ణవేణి విద్యారంగం, నిశిత యుగేష్ యాబాజి కూచిపూడి, రాజానాల పూర్ణ క్రీడలు, శర్వాని శ్రీనివాసరావు న్యాయ సేవ, కళిరెడ్డి సుజాతవైద్య రంగం, కృష్ణవేణి పౌర సేవ, శిరీష పత్రికా రంగంకె. జ్యోతి సేవా రంగంకట్టా పద్మ, యువశ్రీ, జీలకర్ర భువనేశ్వరి, ఆర్ప్లీలు ఆదిలక్ష్మి, అనిత, కొంకి వరలక్ష్మీ , శిరీష తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు, తాతారావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండల కేంద్రంలో ప్రపంచ మహిళా దినోత్సవం వేడుకలు

- డిగ్రీ కళాశాలలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత డి సన్మానం చేసిన ప్రిన్సిపాల్
- మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచ్ లకు సన్మానం చేసిన చింతపల్లి ఎంపీడీవో





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 08:-**చింతపల్లి మండలంలో ప్రపంచ మహిళల దినోత్సవం సందర్భంగా చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత డిక్లే డిగ్రీ కళాశాల విద్యార్థులతో స్వాగతం పలుకుతూ కళాశాలలో ఆహ్వానించారు

వినీత మాట్లాడుతూ మహిళలను గౌరవించాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు,, ఈనాటి మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీని ఇవ్వాలని సూచించారు అసిస్టెంట్ కమాండెంట్ వినీత డిక్లే శాలువా తో సన్మానం చేసిన ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు,

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కే లీల పావని, కేజియా, టి జగదీష్ బాబు జగత్ రాయి నాగేంద్రబాబు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

చింతపల్లి మండల పరిషత్తు సమావేశ మందిరంలో జరుపుకున్నారు ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు, జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు చింతపల్లి ఎంపీపీ అనూష దేవి,, సర్పంచ్ ఫోరంఅధ్యక్షులు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీ ఎంపీపీ సర్పంచులు ఎంపీటీసీలు వెలుగు సిబ్బంది, కో ఆప్షన్ నెంబరు పాల్గొన్నారు

# శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ





**గాజువాక: పెన్ పవర్, మార్చి 08** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భారీ అన్న ప్రసాదం ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ ముఖ్య అతిథులు చేతులు మీదుగా జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటేనని అన్నారు. వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి విదర్శనం ఉంటుందని అన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఆరావల్లి రంగనాథచార్యులు, తాతాచార్యులు వారి నిర్వహణలో స్వామివారి అలంకరణ జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో పెంటకోట రాజు, ఆడారి సూరిబాబు, ఓల్లేటి నూకరాజు ,కె. జానకి, శరగడం సావిత్రమ్మ,నాగమణి, హిమజ, పద్మ, లక్ష్మమ్మ, చిట్టెమ్మ ,మంగమ్మ, వరలక్ష్మి, మురళి రెడ్డి,లత,గౌరీ,రామ,కుమారి , పండూరి అరుణ, పండురి సత్యవతి, కె. భవాని,ఏం. ఈశ్వరమ్మ చిన్నమ్మలు, శారదమ్మ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# భూముల ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ సద్వినియోగం చేసుకోవాలి





- పాడేరు లో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం
- జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్

**పాడేరు,పెన్ పవర్ మార్చి 08.**అల్లూరి జిల్లా ఆన్ లైన్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.శనివారం స్థానిక కుమ్మరిపుట్టు గ్రామం వద్ద మొదటిసారిగా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో భూములు క్రయవిక్రయాలు తెల్లకాగితాలపై రాసుకునేవారని చెప్పారు. ఎల్.టి.ఆర్ చట్టం ప్రకారం తాసిల్దార్ కార్యాలయంలో భూములు రిజిస్ట్రేషన్ జరిగేదని చెప్పారు.దానిని విచారణ చేసి ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి ఎల్.టి.ఆర్ చట్టం కింద ఫారం ఎల్ జారీ చేసే వారిని చెప్పారు.భూ యజమానులు భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.భూములు రిజిస్ట్రేషన్ వల్ల ప్రభుత్వానికి ఆదాయం సమకూర్తుందని పేర్కొన్నారు.టౌన్ ప్లానింగ్ అధికారులకు లేఖ రాశామని చెప్పారు.టౌన్ ప్లానింగ్ వలన పట్టణం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఫారం కె,ఫారం ఎల్ గురించి స్థానిక మీడియా ద్వారా సచివాలయాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జిల్లాలో పాడేరు,రంపచోడవరంలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం వలన గిరిజనులకు మేలు జరుగుతుందని చెప్పారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియపై గిరిజనులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గతంలో భూములు క్రయవిక్రయాలు నోటిమాట ద్వారా జరిగేవని చెప్పారు.వాటి వలన భూ తగాదాలు భూ సమస్యలు ఏర్పడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడం వలన భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు.

డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ జి.బాలకృష్ణ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చామని చెప్పారు.గిరిజన చట్టాలకు లోబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు.గతంలో తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్ లను ఆన్లైన్ చేస్తామని పేర్కొన్నారు. ఆన్లైన్ ప్రక్రియ వలన డాక్యుమెంట్లను ఎప్పుడైనా పొందడానికి అవకాశం ఉందన్నారు.భూములు, ఆస్తులు రిజిస్ట్రేషన్లు ఆన్లైన్ లో జరగడం వలన తప్పిదాలు జరగవని స్పష్టం చేశారు. బయోమెట్రిక్ తో ఆధార్ నంబర్లకు రెవెన్యూ రికార్డులుఅనుసంధానం చేసి రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పారు.జిల్లాలో రిజిస్ట్రేషన్లు పెరిగితే అరుకు వ్యాలీ,అదే విధంగా ఇతర మండలాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.మండలాల్లోని భూముల మార్కెట్ విలువలను నిర్ణయించి ఆన్లైన్లో పొందుపరచడం జరిగిందన్నారు.భూముల విలువలను ఆన్లైన్లో చూసుకోవచ్చని అన్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్ లను ఆన్లైన్ చేస్తామని పేర్కొన్నారు.అనంతరం ఇద్దరు నూతన వధూవరులకు వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె అభిషేక్ గౌడ,జిల్లా రిజిస్ట్రార్ డి. ఉపేంద్రరావు,జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కే.కే.రమేష్, సీనియర్ సహాయకులు ఎస్ చంద్రశేఖర్,చింతల వీధి సర్పంచ్ వంతాల సీతమ్మ, లగిసపల్లి సర్పంచ్ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలనకు గ్రామాల్లో కళా జాతర :-

ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కూర్మారావు

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 08:-** చింతపల్లి గూడెం కొత్త వీధి మండలాల్లో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఈరోజు లంబసింగి, అసరాడ గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు అలా జాతర ద్వారా నాటు సారాకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం కలిగించడం జరిగింది . నాటు సారా తయారుచేసిన అమ్మిన ఆంధ్రప్రదేశ్ ప్రొబిషన్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కూర్మారావు అన్నారు

నాటు సారా సేవించడం వలన కలిగే దుష్పణామాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రోహిబిషన్ చట్టం ప్రకారం నాటుసారా తయారు చేయడం అమ్మడం చట్టరీత్య నేరమని అన్నారు. నాటుసారా సంబంధిత ఫిర్యాదుల కొరకు 14405 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామాలలో ఎవరైనా నాటుసారా తయారు చేసిన, అమ్మినా టోల్ ఫ్రీ నంబర్ ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. సమాచారం అందించిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ రవి తేజ, జగన్, శివ, చింతపల్లి ఎక్సైజ్ సిబ్బంది, మహిళా పోలీస్,




ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్లకు ఘన సన్మానం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 8:** గూడెం కొత్త వీధి మండలానికి సంబంధించి జీకే వీధి మరియు సీలేరు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ బదిలీపై అనకాపల్లి జిల్లాకు వెళుతున్న ఆరుగురు కానిస్టేబుల్ లకు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. వరప్రసాద్ ఆధ్వర్యంలో వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ వరప్రసాద్ తో పాటు జీకే విధి ఎస్ఐ అప్పలసూరి, పీలేరు ఎస్సై ఇతర పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సుస్థిర గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించండి





జిల్లా పంచాయతి అధికారి లవ రాజు

**పాడేరు,పెన్ పవర్ మార్చ్ 08.** అల్లూరి జిల్లా పాడేరు కేద్రంలో మహిళలందరూ సుస్థిర గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలని జిల్లా పంచాయతి అధికారి బి. లవరాజు కోరారు.శనివారం మినుములూరు పంచాయతిలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో డిపిఓ మాట్లాడుతూ,గ్రామంలో నిరక్ష రాస్యత లేకుండా మహిళలు భాద్యత వహించాలని,బడి ఇడు గల పిల్లలందర్నీ బడికి పంపించాలని,పారిశుధ్య నిర్వహణపై చైతన్యం కావాలని సూచించారు. జిల్లాలో మినుములూరు గ్రామ పంచాయతి విమెన్ ఫ్రెండ్లీ పంచాయతిగా ఎంపిక కావడం సంతోషకరమన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల జిల్లా కో ఆర్డినేటర్ పి.ఎస్. కుమార్, ఎంపిడిఓ డేవిడ్ రాజు, ఇఓపిఆర్డి రమేష్, ఇంజినీరింగ్ సహాయకులు, డిజిటల్ సహాయకులు, పంచాయతి కార్యదర్శి, పాటశాల కమిటీ సభ్యులు, పెషా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 51 వ వార్డు టిడిపి పార్టీ ఆఫీసు నందు మహిళా దినోత్సవ సంబరాలు.

**మాధవధార , పెన్ పవర్, మార్చ్ 08:**జోన్ 5 పరిధిలో 51 వ వార్డు నందు రాజీవ్ నగర్ ఏరియా టిడిపి పార్టీ కార్యాలయం నందు మహిళ దినోత్సవ సందర్భంగా టిడిపి పార్టీ సీనియర్ కార్యకర్త తాతినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి గా వుడా చైర్మన్ ప్రణవ్ గోపాల్ విచ్చేసి మహిళ యొక్క గొప్పతనాన్ని మాట్లాడుతూ ఈ సృష్టిలో మాతృ మూర్తి ప్రేమ వెలకట్టలేనిదని, దెబ్బ తగిలితే అమ్మా ! అనే అద్భుత సృష్టి అమ్మ అని వివరించారు.ఇదే సందర్భంలో తెలుగు యువత అధ్యక్షుడు నరసింహ చౌదరి మాట్లాడుతూ




పిల్లలు సమాజంలో ఉన్నతంగా ఎదగాలంటే పిల్లలకు నైతిక విలువలు నేర్పడం అవసరమని అవి తల్లి నుండే ఎక్కువగా అలవడతాయని తద్వార సమాజ అభివృద్ధికి స్త్రీ మూలమని వివరించారు. మరియూ మహిళ ఎక్కడ ఉంటే అక్కడ ఆనందం అనురాగం ఆప్యాయత సంతోషం కలుగుతాయని మహిళ దినోత్సవ సందర్భంగా తెలియజేశారు. మరియూ తాతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వార్డ్ లో ఉన్న మహిళలకు చీరలు పంచారు. ఈ కార్యక్రమానికి ధవళకుమారి, లలిత, వెంకటలక్ష్మి, బొమ్మనా శ్రీను, పేర్రాజు, భారతి , సతీష్, పార్వతి మరియూ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# స్వమిత్వ సర్వే ను పకడ్బందీగా చేయండి

జిల్లా పంచాయతి అధికారి లవ రాజు






**పాడేరు,పెన్ పవర్ మార్చ్ 08.** అల్లూరి జిల్లా స్వమిత్వ సర్వే ను పకడ్బందీగా చేయాలని జిల్లా పంచాయతి అధికారి బి.లవ రాజు ఆదేశించారు. శనివారం స్థానిక ఎంపి.డి.ఓ కార్యాలయంలో జరిగిన డివిజినల్ స్థాయి స్వమిత్వ సర్వే శిక్షణ శిభిరంలో పాల్గొన్న డి.పి.ఓ మాట్లాడుతూ, జిల్లాలోని దేవీపట్నం మినహా 21 మండలాలోని 21 గ్రామాలలో స్వమిత్వ సర్వేను పైలట్ ప్రాజెక్ట్ గా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని,దీని ప్రకారం ముందుగా ఎంపిక చేసిన 21 గ్రామాలలో గ్రామ కంట0 భూములు సర్వే చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ సందర్భంగా సర్వే మరియు భూములు శాఖ ఆధ్వర్యంలో ఉప సర్వే ఇన్స్పెక్టర్ వెంకట రావు 11 మండలాల ఇంజినీరింగ్ సహాయకులు,డిజిటల్ సహాయకులు,సర్వేయర్లు, పంచాయతి కార్యదర్శులకు శిక్షణను అందజేశారు.

ఈ శిక్షణలో భాగంగా రోవర్ (డిజిపిఎస్) వినియోగంపై అవగాహన కల్పించారు.

రంపచోడవరం,చింతూరు డివిజన్ల ఫరిధిలో గల 10 మండలాల సిబ్బందికి రంపచోడవరం ఎంపిడిఓ కార్యాలయంలో శిక్షణను అందజేస్తున్నట్లు డిపిఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల జిల్లా కో ఆర్డినేటర్ పి.ఎస్.కుమార్, ఇఓపిఆర్డి రమేష్,ఇంజినీరింగ్ సహాయకులు,డిజిటల్ సహాయకులు,సర్వేయర్లు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ నయం..






**బెహారాలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 8 :** బ్రెస్ట్ క్యాన్సర్ ను ముందుగా గుర్తిస్తే దానిని సులభంగా నయం చేయవచ్చని, 92వ. వార్డు మహిళా కార్పొరేటర్ బివివి ఎస్ దేవి (బెహరా స్వాతి)అన్నారు. సూర్యుడు ఉదయించక ముందునుండే మనం లేచి, సపర్యలు చేసి, సూర్యుడు అస్తమించినా కూడా మన పని మనమే చేసుకుంటునే ఉంటున్నామని, అందుకు మనకు మనమే సాటని మహిళా దినోత్సవం సందర్భంగా గుర్తు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బెహరా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. బెహరా రవితేజ ఆదేశాల మేరకు బెహరా ఆసుపత్రి ప్రాంగణంలో బ్రెస్ట్ క్యాన్సర్ పై ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా 34, 91, 92 వార్డుల మహిళా కార్పొరేటర్లు తోట పద్మావతి, కుంచె జ్యోష్ణ, బివివిఎస్ దేవిలు పాల్గొన్నారు. ముందుగా బెహరా ఆసుపత్రి కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డా. ప్రవీణ్య మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై వీడియో ప్రెజెంటేషన్ ద్వారా క్యాన్సర్ ను ఎలా గుర్తుపట్టాలో వివరించారు. వంశపారపర్యంగా ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని, అలాగే మనం తినే ఆహారంతో కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ఆధునిక యుగంలో పురుషులతో పాటు మహిళలు కూడా సమానంగా పనిచేస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు తమ ఆరోగ్యం పట్ల, ఆహారపు అలవాట్ల పట్ల కూడ శ్రద్ధ చూపాలని, దీని ద్వారా క్యాన్సర్కు దూరంగా ఉండగలుగుతామని తోట పద్మావతి అన్నారు. ఒకప్పుడు అక్షరాస్యతలో వెనుకబడిన మహిళలు ఇప్పుడు పురుషులతో సమానంగా చదువుకుంటున్నామని, కాబట్టి బ్రెస్ట్ క్యాన్సర్ పై ప్రతీ మహిళ అవగాహన పెంచుకుని, దానిని నిర్మూలించే దిశగా ప్రయత్నించాలని ప్రకారం కుంచే జోష్ణ అన్నారు. అనంతరం మహిళా కార్పొరేటర్లను రవితేజ శాలువతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో న్యూట్రిషన్ డా. సృజని, అధికసంఖ్యలో మహిళలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు







**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 8 :** పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అదేశాలు మేరకు ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు కేక్ కట్ చేసి, మహిళలకు మిఠాయి తినిపించి, వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న మహిళలకు శాలువా కప్పి, సన్మానించి, మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ, మహిళా నాయకులు నరవ అనూష, పద్మావతి, మంగలక్ష్మి , లత, ఏఎస్ఐ గోవిందమ్మ , రాదా, అమ్మాజీ, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండవాలు పనులను పరిశీలించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 8 :** జీవీఎంసీ 91వ వార్డ్, గోపాలపట్నం, రామకృష్ణనగర్ కాళీమాత అమ్మవారి ఆలయనికి వెళ్లే మార్గంల్లో గత ఏడాది కురిసిన వర్షలు కారణంగా కొండ చర్యలు విరిగి పడ్డాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు కృషితో సుమారుగా రూ.2 కోట్ల తో కొండవారు ప్రాంతంలో జరుగుతున్న పనులను జీవీఎంసీ అధికారులు, స్థానిక నాయకులతో పరిశీలించాడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కొండ ప్రాంతం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గణబాబుకి లికృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారిపిన్ని సత్తిరాజు మొదలగున్నవారు పాల్గొన్నారు.

# శ్రీ వరాహలక్ష్మినృసింహ స్వామివారి గరుడ సేవ





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 8 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా, అంబిడి చంద్రకళ కు ఘనంగా సన్మానం చేశారు

**పాడేరు,పెన్ పవర్ మార్చి 08.** అల్లూరి జిల్లా మన్యం ప్రజా గాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ సతీమణి అంబిడి చంద్రకళ కు ఈరోజు విశాఖపట్నం సింహాచలం దేవస్థానం లో ఘనంగా సన్మానం చేశారు. హుకుంపేట మండలం లో ప్రభుత్వ ఉపాద్యాయురాలిగా పనిచేస్తూ,తన భర్త చేస్తున్న ప్రజా సమాజ సేవకు తాను ఆర్థికంగా అండగా నిలుస్తున్నందుకు గాను ఈ రోజు సన్మానం దక్కిందినీ ఆయన హర్షం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమం లో దేవాలయ ఏ.ఓ తో పాటు,తలారి జానకి రావు,అంబిడి రాజయ్య తదితరులు పాల్గున్నారు.

# గృహా నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుడిగాలి పర్యటన.

**మావోయిస్టు ప్రాంతం బలపం పంచాయతీలో బాబునాయక్ సందర్శన**





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 08 :-** చింతపల్లి మండలం మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన బలపం పంచాయితీ శివారు గ్రామాలలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.బాబు నాయక్ పర్యటన చేశారు. పీఎంఏవై గ్రామీన్ 2.0 సర్వే, పీఎం జన్మన్ గృహాల పరిశీలనలో భాగంగా ఆయన ఆకస్మికంగా మండలానికి విచ్చేసి మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన బలపం పంచాయితీ శివారు గ్రామాలైన వీరవరం, బురదమామిడి, కుడుముల, సుర్తిపల్లి గ్రామాలను సందర్శించి పీఎం జన్మన్ పీఎం జన్మన్ లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు ఆయనను సంప్రదాయ పద్ధతిలో దింసా నృత్యాలతో సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గృహాలు మంజూరైన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకున్నట్లు అయితే సంబంధిత అధికారులు జిఓ టాగ్ చేసి దశలవారీగా బిల్లులు పెట్టడం జరుగుతుందని, బిల్లులు పెట్టిన మూడు రోజులలో లబ్దిదారుల వ్యక్తిగత ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని అన్నారు. బలపం పంచాయతీలో 16 పివిటిజి గ్రామాలు ఉండగా 315 గృహాలు పీఎం జన్మలో మంజూరు అయ్యాయని, అల్లూరి జిల్లా కలెక్టర్ చొరవతో పివిటిజి లకు నూతనంగా జిల్లాలో పీఎం జన్మన్ పథకం ద్వారా 38385 సర్వే చేపట్టడం జరిగిందని వారందరికీ త్వరలో గృహాలు మంజూరు కానున్నాయని అన్నారు. పీఎంఏవై గ్రామీన్ 2.0 సర్వేలో ఇప్పటి వరకు తమ సిబ్బంది 1050 మందికి జియో ట్యాగ్ చేయడం జరిగిందని అర్హులైన ఎస్టీ లబ్ధిదారులు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సంప్రదించి మార్చి 31 లోగా జియో ట్యాగ్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కే.రమణ బాబు, వర్క్ ఇన్స్పెక్టర్ ఎస్.రాజారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిహెచ్.చిరంజీవి, కూటమి నాయకులు మాజీ సర్పంచ్ జి.అప్పారావు, పీసా సభ్యులు, హ్యూమన్ రైట్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గణబాబు కార్యాలయంలో ప్రజలనుంచి విన్నతుల స్వీకరణ



**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 8 :** ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు గోపాలపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండి, వినతి పత్రాలు స్వీకరించి, పరిష్కారించే విదంగా చర్యలు చేపట్టారు.

# నేత్రపర్వంగా శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 8 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

# పెందుర్తి బిజెపి కార్యాలయంలో.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు





**పెందుర్తి, పెన్ పవర్, మార్చి 8 :** భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాదెళ్ల జ్యోతి హాజరైనారు. అదేవిధంగా బిజెపి మహిళ నాయకులు, కార్యకర్తలు మరియు భారతీయ జనతాపార్టీ నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నాదెళ్ల జ్యోతి మాట్లాడుతూ మహిళా సాధికారత మరియు సమానత్వం 33 శాతం రిజర్వేషన్ మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న సంక్షేమ పథకాలు పురోగతి అభివృద్ధి మహిళలకు ప్రత్యేకంగా లబ్ధి చేకూర్చే పథకాలు వివరంగా చెప్పడం జరిగింది. అదేవిధంగా మహిళల ఉద్దేశించి అన్ని రంగాలలో మహిళల ముందుండి ఆంధ్ర రాష్ట్రాల ముందుకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా ఓబీసీ నాయకులు కంచిపాటి సన్యాసిరావు ఎస్సీ మోర్చా నాయకులు భూపతి అప్పారావు సామ్రాట్ మరియు పెందుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ రెడ్డి రామానాయుడు ఓబిసి సెల్ నాయకులు రాజేష్ గారు క్రైట్స్ స్కిల్స్ లో ఉన్న శేషగిరి గారు సావిత్రి గారు సుభాని గారు రమేష్ గారు భారతీయ జనతా పార్టీ మహిళా నాయకులు గోర్లె చిన్నమ్మలు, పార్వతి గారు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ పురస్కరించుకొని, ముఖ్యఅతిథిని దుశాల్వతో సత్కరించి, మొక్కని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పారిశుద్ధ కార్మికురాలికి దుస్సాల్వతో సత్కరించడం జరిగింది.

# శ్రీ స్వామివారి దర్శించుకున్న రిటైర్డ్ ఐఏఎస్ రమేష్ కుమార్





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 8 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలానికి హైదరాబాద్ ఐఏఎస్ రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఎన్ రమేష్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి కార్యనిర్వాహణాధికారి కె.సుబ్బారావు ధ్వజస్తంభం వద్ద నాదస్వర వేదమంత్రాలతో అతిది మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. ముందుగా కప్ప స్తంభము ఆలింగనము, బేడ మండపము ప్రదక్షణ, స్వామివారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరము అమ్మవారి దర్శనము తదుపరి నాదస్వర వేద మంత్రాలతో స్వామివారి వేద ఆశీర్వచనమిచ్చి, స్వామి జ్ఞాపిక ప్రసాదాలు ఆలయ కార్య నిర్వహణాధికారి కె . సుబ్బారావు అందజేశారు. వీరితో డిప్యూటీ కమిషనర్ రాధా సహాయ కార్య నిర్వహణ అధికారి ఎన్ ఆనంద్ కుమార్ ఆలయ పర్యవేక్షణ అధికారి జీ.వి.ఎస్. కే. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకులు





**పెందుర్తి, పెన్ పవర్, మార్చి 8 :** జీవీఎంసీ 98వ వార్డు, పెందుర్తి, సుజాతనగర్ జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ మహిళా కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వీర మహిళలు అందరితో కేక్ కట్ చేయించి, అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుతోపాటు 77వ వార్డ్ కార్పొరేటర్ బొట్టు సూరి కుమార్, వార్డు అధ్యక్షులు పిన్నింటి పార్వతి, పద్మ, మడక గౌరీ, నాగసుధా, వరూధిని, హైమావతి, లావణ్య, దాసరి విజయలక్ష్మి నియోజకవర్గ స్థాయి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లల అత్యవసర చికిత్సకు కొత్త మైలురాయి





పీడియాట్రిక్ అల్ట్రాసౌండ్ %ఉ 2ఐ% ఈకో ప్రోబ్ ప్రారంభం మేము ఎంతో ఆనందంతో ఒక విషయం మీతో పంచుకుంటున్నాము ,

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 8 :**మన పిల్లల అత్యవసర చికిత్స విభాగం లో అత్యాధునిక పిల్లల అల్ట్రాసౌండ్ మరియు 2%ఐ% ఈకో ప్రోబ్ ఏర్పాటు చేయబడింది. ఈ సౌక ర్యం పిల్లల అత్యవసర వైద్యంలో విప్లవాత్మక మార్పు తీసుకురావడమే కాకుండా, క్షణాల్లో నిర్ధారణ చేయడం, ఉత్తమ చికిత్స అందించ డం, మరియు రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లో కీలకంగా మారనుంది. పాయింట్-ఆఫ్ -కేర్ అల్ట్రాసౌండ్ సౌకర్యం ద్వారా మా పి.ఐ.సి యు వైద్య బృందం ఇప్పటి నుంచి కింది ముఖ్య పరీక్షలను నిర్ధారించగలదు:రక్తనాళాల స్థితి అంచనాలి %-% షాక్, కష్టతరమైన ఐవి యాక్సెస్, మరియు ఐ వి సి స్థితిని అంచనా వేయడానికి కీలకం.హృదయ సంబంధిత పరీక్షలు హృదయ కార్యకలాపాలను అంచనా వేయడానికి, పరికా ర్డియల్ ఎఫ్యూషన్ మరియు హీమోడైనమిక్ అస్థిరతను గుర్తించడానికి తక్షణ ఈకోకార్డి యోగ్రఫీని అందిస్తుంది.ఊపిరి తిత్తుల వ్యాధి పరిశీలన %-% ప్లీయురల్ ఎఫ్యూషన్, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు, న్యూమోథోరాక్స్ గుర్తించడానికి, మరియు ద్రవం ఎస్పిరేషన్ ఏ.ఎస్. కోసం ఉపయోగపడుతుంది.న్యూరోసోనోగ్రఫీ %-% నవజాత శిశు వులలో మెదడు వ్యాధులను నిర్ధారించడంలో సహాయపడుతుంది.కడుపు అల్ట్రాసౌండ్ %-% ఆకస్మిక కడుపు నొప్పి, అసి టీస్, కాలేయ సంబంధిత సమస్యలు మరియు ప్రేగు వ్యాధులను బెడ్‌సైడ్ వద్దే పరీక్షించ గలదు.

ఈ సౌకర్యం మా పి.ఐ.సి.యు. లో ఒక గేమ్ చేంజర్ గా మారనుంది. ఇది లిరేడియాలజీ పై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు, అత్యవ సర పరిస్థితులలో రోగులను తరలించాల్సిన అవసరాన్ని తగ్గిస్తుంది ముఖ్యంగా,క్షణాల్లో నిర్ధారణ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం పెరుగుతుంది,మా హృదయపూర్వక కృతజ్ఞతలు ఈ విశిష్ట వసతిని ఏర్పాటు చేయ డంలో డాక్టర్ బుజ్జిబాబు హెచ్ ఓ డి రేడియాలజీ, సహకారం ఎనలేనిది.వారి సత్వర స్పంద న, సహకారం మరియు సాంకేతిక మార్గదర్శక త ద్వారా మా బాల వైద్య నిపుణులకు అత్యవ సర చికిత్సలో అల్ట్రాసౌండ్ వినియోగాన్ని మెరుగుపరచుకునే అవకాశాన్ని కల్పించారు.

మా ప్రియమైన కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద కు మా హృదయపూర్వక కృ తజ్ఞతలు వారి దృఢ సంకల్పం, శ్రద్ధ మరియు కృషిలి వల్లే ఈ సౌకర్యం నెరవేరింది.ఇది రోగుల కు మేలుకలిగించడంతో పాటు, యువ వైద్య విద్యార్థులు మరియు అధ్యాపకులకు అత్యవ సర చికిత్స నైపుణ్యాలను నేర్చుకునే అద్భుత మైన అవకాశం కల్పించనుంది అంతేకాకుండా, ఈ గొప్ప అభివృద్ధికి , మార్పు కు మార్గదర్శక త్వం అందించిన మన గౌరవనీయ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు మేము అత్యంత కృతజ్ఞత లు తెలుపుతున్నాము వారి పారదర్శకమైన నాయకత్వం, పరిపాలనా సహాయం మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ అభివృద్ధికి చూపించి న నిబద్ధత వల్లే ఇది సాధ్యమైంది. మన పి.ఐసి యు.కోసం మరో మైలురాయి ఈ అత్యాధు నిక అల్ట్రాసౌండ్ మరియు 2%ఐ% ఈకో ప్రోబ్ సాయం తో, మా పి.ఐసి యు పిల్లల ఆరోగ్య అత్యవ సర చికిత్సకు కొత్త ప్రమాణాలు ఏర్పరచనుం ది.

ఈ సౌకర్యం ద్వారా చిన్న పిల్లల రోగుల ప్రాణాల ను కాపాడడం, సంక్లిష్టతలను తగ్గించడం, వైద్య విద్యార్థులకు శిక్షణ అందించడం, మరియు అ త్యవసర చికిత్స సేవల నాణ్యతను పెంచడం సాధ్యమవుతుంది. ఈ అవకాశాన్ని మరింతగా వినియోగించుకుంటూ, ప్రతి తీవ్రమైన పరిస్థి తులలో ఉన్న చిన్నారికి తగిన సమయంలో ఉత్తమ చికిత్స అందించడానికి కృషి చేస్తాం.

ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన ప్రతీ ఒక్కరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు




**పాడేరు,పెన్ పవర్ మర్చి 08.**అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర జి.కే వీధి జడ్పీటీసీ కిముడు శివరత్నం ఎంపీటీసీ లు,సర్పంచులు,వివిధ పార్టీ హోదాలో ఉన్న మహిళలు హాజరై కేక్ కటింగ్ చేసి ఘనంగా జరుపుకున్నారు.

హాజరైన మహిళలకు పాడేరు మండల నాయకులు శాలువాలతో సన్మానం చేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మహిళలు మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలి సమాజంలో గౌరవంగా బ్రతకాలి.మహిళలందరూ ముఖంలో చిరునవ్వు తో ఉండాలని ఉద్దేశంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక మంచి సంకల్పంతో మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుంది కుటుంబాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది రాష్ట్రం బాగుంటేనే దేశం కూడా బాగుంటుంది అని గట్టిగా నమ్మి గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో మహిళలకు అభ్యున్నతి సాధికారతకు పెద్దపీట వేసి అన్ని రంగాల్లో మా మహిళలను ప్రోత్సహించి దాదాపు 32 కు పైగా పథకాల ద్వారా భరోసా కల్పించరు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం కేటాయించి గిరిజన దళిత మహిళలను డిప్యూటీ సీఎం హెూం మంత్రి లాంటి పెద్ద పదవుల్లో గౌరవించారు, మహిళల భద్రత రక్షణ కోసం (దిశ)వ్యవస్థను ప్రవేశపెట్టి ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని నమ్ముతూ భవిష్యత్తులో కూడా రాజకీయపరంగా జగన్మోహన్ రెడ్డి మహిళలకు మంచి ప్రాధాన్యత ఇస్తారని అన్నారు.కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మహిళలకు ఎటువంటి ప్రాధాన్యత కల్పించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు, ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఈరోజుకి కనీసం ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న కనీసం మహిళలకు ఇచ్చిన హామీల్లో తల్లికి వందనం,మహిళలకు ఉచిత మూడు సిలిండర్లు, ఉచిత బస్ ప్రయాణం, ఆడబిడ్డ నిధి,మహిళలకు భద్రత కల్పిస్తాం అని చెప్పి "స్త్రీ" శక్తి కార్యక్రమాల ద్వారా రాష్ట్ర మొత్తం డప్పు కొట్టి మరి చెప్పారు కానీ ఏ పథకం కూడా ఈనాటికి అమలు చేయలేకపోయారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశీ రాణి,ఎంపీటీసీలు.గిడ్డి విజయలక్ష్మి,చిప్పడ మీనా, ముదిలి సుబ్బమ్మ.తూపురు ఎర్రయమ్మ,సర్పంచులు.వంతాల సీతమ్మ ,కిల్లో పరమేశ్వరి, గల్లెలి ఆస్విజ,జీలుగు బోయిన భిమలమ్మ, మాదల రమణమ్మ సీనియర్ నాయకురాలు లకె రత్నబాయి,జి మాడుగుల మండల మహిళా అధ్యక్షురాలు నీలమ్మ,

మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా,కించురు సర్పంచులు వంతాల రాంబాబు, వనుగు బసవన్న దొరా,పీసా కమిటీ ఉపాధ్యక్షులు డి.పి రాంబాబు, బోనంగి రమణ,నాయకులు తూపురు గంగరాజు,వంతాల నరేష్,పలసి రామారావు, మోద బాబూరావు,గెమ్మెలి లింగమూర్తి, కిల్లు కృష్ణ, రాగి రాజేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి లోక్అదాలత్ లో 25 మద్యంకేసులకుజరిమానా




**చింతపల్లి పెన్ పవర్ మార్చి 08:-** చింతపల్లి ఎక్స్ఛేంజ్ పోలీస్ స్టేషన్ లో రిజిస్టర్ కాబడిన అక్రమ మద్యం కేసులు సంబంధించిన ఈరోజు 8తేది న మెగా లోక్-అదాలత్‌లో 25 డిపిఎల్ కేసులను చింతపల్లి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నిందితులు నుండి రూ .1,31,358/-రూపాయలు అపరాధ రుసుము గవర్నమెంట్ అకౌంట్ నందు జమచేయడం జరిగింది మరియు ఇన్స్పెక్టర్ చింతపల్లి వారు నాటు సారా త్రాగడం, తయారు చెయ్యడం వల్ల కలిగే చెడు ప్రభావాలపై అవగాహన శిబిరాన్ని కూడా నిర్వహించాము, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోద్దయం 2.0 లో భాగంగా 14405 టోల్ ఫ్రీ నెంబర్ కి నేరములు మీద ఎలా ఫిర్యాదు చెయ్యాలో అవగాహనా కల్పించడం కొరకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కూర్మారావ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది..




రాష్ట్ర ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 8 :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని, రాష్ట్ర బడ్జెట్ లో రూ.4,332 కోట్లు కేటాయించడమ ఇందుకు నిదర్శనమని రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి ఫిర్కొన్నారు. మహిళలు తలచుకుంటే సాధించలేనిది లేదని ఆమె గుర్తుచేశారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో శనివారం ఉదయం జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, స్థానిక శాసనసభ్యులు బోనల విజయచంద్రతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఒక పండగ వాతావారణంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని, మహిళామణులందరికి ఆమె ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఉన్నతమైన స్థానాల్లో నిలిచారని ఆమె గుర్తుచేస్తారు. భారత రాష్ట్రపతి, రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు కూడా మహిళలేనని అన్నారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా, ఆర్థికవేత్తలుగా, విద్యావేత్తలుగా ఎదుగుతున్నారని ఇది శుభదాయకమని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళలకు పెద్దపీట వస్తుందని, ఎన్నడూలేని విధంగా ఈసారి బడ్జెట్లో రూ.4,332 కోట్లు కేటాయించడం హర్షదాయకమని అన్నారు. ప్రతి మహిళా ఒక లక్షాధికారి కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులతో కలిసి వివిధ రంగాల్లో రాణించిన, సేవలందించిన మహిళలకు జ్ఞాపిక, శాలువ, ధృవీకరణ పత్రాలతో సత్కరించారు. వాలీబాల్, రన్నింగ్ , కబడ్డీ, ఖోఖో విజేతలకు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన కళాకారులకు, ప్రేరణ సఖిలకు ప్రసంశా పత్రాలను అందజేసారు. అనంతరం మెగా చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసారు.

జిల్లా కలక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాకు ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. దేశానికి మహిళలు రోల్ మోడల్ రాష్ట్ర మహిళలని అన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ప్రభుత్వ విప్,పార్లమెంట్ సభ్యులతో పాటు ఉన్నత స్థానాల్లో ప్రభుత్వ ఉద్యోగులు కూడా మహిళలేనని గుర్తుచేసారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళ శక్తి స్వరూపిణీ అని, ఆ పార్వతీదేవీ పేరుతో పార్వతీపురం జిల్లాకు నామకరణం కావడం గర్వకారణమన్నారు. మహిళలు అందిస్తున్న సేవలు అనిర్వచనీయమని, సునీత విలియమ్స్ వంటి మహిళలు తన కళలను నిజం చేసుకున్నారని తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి శక్తి ఒక్క మహిళకే ఉందన్నారు. మహిళలపై ఉన్న గౌరవాన్ని, శక్తిని ప్రజలకు తెలియజేయడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. గతంలో బ్యాంకులు ఎస్. హెచ్. జి మహిళలకు రుణాలు మంజూరుచేయాలంటే భయపడేవని, అయితే నేడు రుణాలు మంజూరుచేసేందుకు ముందుకు రావడమే మహిళలు సాధించిన విజయానికి గుర్తు అని కొనియాడారు. రూ.548 కోట్లు %జూం+% మహిళలకు మెప్మా, స్త్రీనిధి ద్వారా బ్యాంకు లింకేజీని అందిస్తున్నామని అన్నారు. ప్రతి మహిళా ఒక లక్షాధికారి కావాలని, ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. జిల్లాలో వీడివికెల ద్వారా %జూం+% మహిళలను ప్రోత్సహిస్తూ, వారికి అండగా నిలుస్తున్నామని, వారి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మూఢనమ్మకాలు ఉన్నాయని, బాల్య వివాహ రహిత జిల్లా కొరకు అనిమియా కమిటీలు, %జూం+%లు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండని అమ్మాయిలకు వివాహాలు జరిపించమని వారి తల్లితండ్రుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అనిమియా ఎక్కువగా ఉందని, గర్భిణీలు, రక్తహీనత లోపం ఉన్న విద్యార్థులకు అనిమియా టెస్టులు జరిపించి, వారికి మంచి పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు. గర్భిణీలు మంచి ఆహారాన్ని తీసుకునేలా చూడాలని అన్నారు. మహిళలందరూ కలిసి అనిమియా ముక్త్ పార్వతీపురంను చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. %జచీణజ% ప్లాట్ ఫారం ద్వారా మహిళలను ప్రోత్సహిస్తున్నామని, గిరిజన మహిళలు నాటు వైద్యం మాని దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యాన్ని పొందాలని కలెక్టర్ సూచించారు. అందరూ సహకరిస్తే మంచి సమాజం ఏర్పడుతుందని, లింగ వివక్షను విడనాడి జాతిపిత మహాత్మాగాంధీ కలలను నిజం చేయాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేసారు.

పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని అన్నారు. వంట గదికి పరిమితమైన మహిళలను చట్ట సభలో శాసనసభాపతి, మంత్రిని చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. అలాగే రాష్ట్ర హెూం మంత్రి, ప్రభుత్వ విప్ కూడా మహిళలేనని తెలిపారు. పురుషులతో పాటు మహిళలకు కూడా ఆస్తిలో సమాన హక్కు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్, మహిళల కొరకు ప్రత్యేకంగా పద్మావతి యూనివర్సిటీ వంటివి ఈ ప్రభుత్వం హయంలోనే జరిగిందని అన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి మహిళలు సాధికారత సాధించేలా చేసిన సంగతిని ఆయన గుర్తుచేసారు. మహిళలు అమృతమూర్తులు, శక్తిమంతులని కొనియాడారు. ప్రతి కుటుంబంలో మహిళ పాత్ర అనితర సాధ్యమని, అటువంటి మహిళలను గౌరవించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే ఈ వేడుకలను నిర్వహించుకుంటున్నామని వివరించారు.

ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం గిరిజనాభివృద్ధి సంస్థ అహర్నిషలు కృషి చేస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని మహిళలు మానసికంగా బలవంతులని అని, వారు తలచుకుంటే దేనినైనా సాధించగలరని చెప్పారు. జనాభాలో సగభాగం మహిళలోనని అన్నారు. అటువంటి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వీడీవీకెలను ఏర్పాటుచేసి, అవసరమైన శిక్షణ, యంత్రాలు, మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. ఐటిడిఏ పరిధిలో 300 సంఘాల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసామన్నారు. గిరిజన విద్యార్థినుల విద్య కొరకు ఆశ్రమ, గురుకుల, జిల్లా పరిషత్, మండల పరిషత్, మునిసిపల్ పాఠశాలలు ఉన్నాయని అన్నారు. అనిమియా, సికిల్ సెల్ వంటివి ఈ ప్రాంతంలో ఉన్నాయని, వాటిని నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గిరిజన ప్రాంత మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, విద్యార్థులు బాగా చదువుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.

జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత మాట్లాడుతూ ప్రతి ఏడాది ఒక నినాదంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం పరిపాటి అని అన్నారు. ఈ ఏడాది పురుషులతో సమానంగా సంఘంలో, సమాజంలో గుర్తించబడాలనేది నినాదమని, ఆ దిశగా మహిళలు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.

జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి డా. టి.కనకదుర్గ మాట్లాడుతూ చాలా మంది మహిళల త్యాగఫలము అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు కారణమని అన్నారు. 1908లో మెక్సికోలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై జరిగిన న్యాయ పోరాటానికి గుర్తుగా ఈ వేడుకలని తెలిపారు. నాటి నుంచి మహిళలకు ఒక గుర్తింపు వచ్చిందని, ఆ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు పథక సంచాలకులు సుధారాణి, వై.సత్యంనాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి డా. యస్.తిరుపతినాయుడు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ యం.వి.కరుణాకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి యస్.కృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యస్. భాస్కరరావు, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా. టి. జగన్మోహనరావు, జట్టు ఆశ్రమం నిర్వాహకురాలు వెలిగొండ పద్మజ, చేనేత జౌళి శాఖ సహాయ అభివృద్ధి అధికారి ఎన్.వెంకటరమణ, సీడీపీఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి దాతృత్వం పై ప్రశంసలు

పండగ ఖర్చులకు రూ.5000 ఆర్థిక సాయం.



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 8 :** సేవ చేయడంలో ముందుండే మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ 35 వార్డుల నేతల ఆధ్వర్యంలో ఇరువురికి పండుగ ఖర్చులకు ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు. ఆసీలమెట్ట కార్యాలయం లో ఆలయ కమిటీ సభ్యులకు రూ. 5000 రూ పాయలు నగదును స్వయంగా వాసుపల్లి గణే ష్ కుమార్ అందజేశారు. కుల మతాలకు అతీ తంగా, ప్రజాసేవే పరమావధిగా సాయం అంటే తన వద్దకు వచ్చే వారికి సొంత నిధులతో చే యూతనందిస్తున్నారు. వాసుపల్లి గణేష్ కుమా ర్ సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నారు.అధికారంలో లేకున్నా తన ప్రజలకు అండగా నిలబడాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా కార్య దర్శి ఆది విష్ణు రెడ్డి, సౌత్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు సువార్త రాజు, ఎర్రినమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ, 34వ వార్డ్ అధ్యక్షులు అలుపన కనకా రెడ్డి ,లింగం శ్రీను, అరుగుల రాజు, బోర శ్రీనివాస్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస సౌకర్యాలు లేకున్న ఉపాధి పనులు

ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.పృధ్వి డిమాండ్



**పాడేరు,పెన్ పవర్ మార్చి08.** అల్లూరి జిల్లా పెదబయిలు మండలం లో ఉపాధి పనుల్లో కనీస సౌకర్యాలు,భద్రత లేకుండా భారీ ఎండలతో పనులు చేయవలసి వస్తుందని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ,పృధ్వి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఏజెన్సీ 11 మండలాలలో ఆదివాసులకు ఉపాధి పనుల కోసం పనిముట్లు,మంచినీరు,టెంట్, మెడికల్ కిట్టు తదితర సౌకర్యాలు కల్పించవలసి ఉన్నప్పటికీ,ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా, వారికి కనీస భద్రత లేకుండా ముమ్మర ఎండతో పనులు చేపించుకుంటున్నారని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈరోజు తమ గ్రామమైన పెదబయలు మండలం గోమంగి పంచాయతీ సరియపల్లి కోలనీ మేము ఉపాధి పనులు చేయటం జరిగిందని అందులో ఎటువంటి సౌకర్యాలు లేకుండా అధికారులు ఉపాధి పనులు చేపిస్తున్నారని తక్షణమే అధికారులు ప్రభుత్వ స్పందించి,ఉపాధి పనుల సమయంలో వారికి కావలసిన అన్ని సదుపాయాలు కల్పించాలని వారికి ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే.లాలి బాబు,సురేష్ కుమార్, వెంకటరమణ,కొండబాబు, కళ్యాణం,కోటి బాబు ఆర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంనీ సర్పంచ్ పూర్ణిమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు





**హుకుంపేట,పెన్ పవర్ మార్చ్ 08.** అల్లూరి జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా హుకుంపేట సర్పంచ్ పూర్ణిమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం హాజరయ్యారు. పత్రిక విలేకర్ల సమావేశంలో ఆయన ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాలలో ఉద్యోగ రంగంలో రాజకీయ రంగంలో వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని, ఈనాటికి మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీనిస్తున్నారని ఆయన తెలిపారు.ఎమ్మెల్యే చేతులు మీదుగా ఉత్తమ ఉద్యోగులు కు సన్మానం కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో హుకుంపేట మండలం ఎమ్మార్వో ప్రకాష్, సీ.ఐ సన్యాసినాయుడు, హుకుంపేట డాక్టర్ సౌజన్య,ఉప్ప డాక్టర్ రేఖ, ట్రైబల్ వెల్ఫేర్ డి డి రజిని, వైస్ ఎంపీపీ ప్రియాంక, హుకుంపేట మండలం మహిళా ఉద్యోగులు, హుకుంపేట మహిళా ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ఇంత విజయవంతం అవ్వడానికి ఎంతగానో కృషి చేసిన హుకుంపేట మహిళా ఉద్యోగులు రమ్య, రత్నకుమారి,శాంతి,సత్యవతి, పార్వతి అందరికీ హుకుంపేట సర్పంచి పూర్ణిమ కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమం కి విచ్చేసిన మహిళా ఉద్యోగులు కు,ప్రజా ప్రతినిధులు అందరికి ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 08.** మండల కేంద్రంలో 109వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం వారి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణము నుండి భారీ ర్యాలీగా వచ్చి నాలుగు రోడ్ల కూడలి వద్ద మానహారంగా ఏర్పడి పలు నినాదాలు చేశారు. మహిళలు హక్కుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇన్చార్జ్ ఎంపీడీవో వి సూర్యనారాయణమూర్తి, ఎస్సై సూర్యనారాయణ, సూపర్వైజర్ రాజేశ్వరి లు మాట్లాడుతూ.. మహిళాలు సాధికారత సాధించాలని, మహిళల చట్టాల హక్కులపై ప్రతి ఒక్క మహిళా అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను, హింసలపై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండాలన్నారు. పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో సమానంగా పోటీపడి ఉద్యోగ రాజకీయ, వ్యాపారలో రాణిస్తూ ఉండడం గొప్ప విశేషం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిస్థితులలో 1975 మార్చి 8న 75 దేశాల కలిసి ఐక్యరాజ్యసమితిలో తీర్మానించి మార్చి 8న ప్రపంచ మహిళ దినోత్సవం గా జరుపుకోవాలని నిర్ణయించారని, ఆ ఆనవాయితీ కొనసాగుతుందన్నారు. ఆర్థిక అభివృద్ధి రంగాల్లో పోటీపడేందుకు మహిళలకు చదువుల పట్ల ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే సమాజంలో మహిళల పట్ల ఉన్న అపోహ తొలగిపోతుందన్నారు. పూర్వపు కాలంలో మహిళలు అనేక రంగాల్లో రాణించి మహిళలు ఎక్కడ తక్కువ కాదని నిరూపించుకున్నారని నేడు మహిళలు భారతదేశ రాష్ట్రపతి, భారత ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రులు, రాష్ట్ర గవర్నర్లు, ఇలా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ప్రతి ఒక్క విద్యార్థినిలు వారిని ఆదర్శంగా తీసుకొని చదువులు పట్ల రాణించాలన్నారు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధి మెరుగుపరిచేందుకు ప్రణాళికలు రూపొందించ అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతిరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్, వి రవికుమార్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిహెచ్ వరహాలమ్మ, జే పార్వతమ్మ, జయభారతి, ఎస్ సత్యనారాయణ, సచివాలయ మహిళా పోలీసులు అంగన్వాడి కార్యకర్తలు బాలికల1,2 విద్యార్థినిలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలం చెల్లిన శీతల పానీయాలతో ముగ్గురుకి అస్వస్థత

- శీతల పానీయాలను స్వాధీనం చేసుకున్న అధికారులు.
- జిల్లా విజిలెన్స్ మెంబర్ ఎస్ ప్రసన్నకుమార్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 08.** మండలంలో ఓ దురదృష్ట సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. మండల కేంద్రం సమీప ధోనిపుట్టు గ్రామంలో ఫంక్షన్ నిమిత్తం రోబ్బా రాందాస్ అనే వ్యాపారి వద్దనుండి కాలం చెల్లిన శీతల పానీయాలు కొనుగోలు చేసి ఆ కూల్ డ్రింక్స్ తాగి ముగ్గురు చిన్నారులు అస్వస్థత గురయ్యారు. ఈ విషయాన్ని గమనించి సదరు బాటిల్లను పరిశీలించగా కాలము చెల్లిందిగా గుర్తించి అల్లూరి సీతారామరాజు జిల్లావిజిలెన్స్ మెంబర్ సోనియా ప్రసన్నకుమార్ కు కుటుంబ సభ్యులు తెలియపరచారు. వారు సదరు దుకాణం వద్దకు వెళ్లి పరిశీలించగా భారీ మొత్తంలో కాలం చెల్లిన శీతల పానీయాలు దర్శనమిచ్చాయి. 1/2 లీటర్ల( 230 కేసులు) 2 వాటర్ బాటిల్లు (21 కేసులు) స్వాధీన పరుచుకుని రెవిన్యూ సిబ్బంది తో పాటు పంచాయతీ అధికారుల సమక్షంలో అప్పగించారు. కాలం చెల్లిన శీతల పానీయాలు అమ్ముతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విజిలెన్స్ మెంబర్ ప్రసన్నకుమార్ తెలిపారు. కాలం చెల్లిన శీతలపానియాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పెసా కమిటీ సభ్యులు సుబ్బారావు, పద్మనాభం, వినియోగదారుల సేవా సంఘ సభ్యులు కాంతారి మోహన్, భూషణ్ పూర్ణ పాల్గొన్నారు.

## ఫ్రీ బస్సు పధకం... జిల్లాకే పరిమితం

**నెల్లూరు, మార్చి 8, పెన్ పవర్:** కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం పై ఇచ్చిన మాటను తప్పనుందా?, తెలంగాణ లో ఈ పథకం కారణంగా ప్రభుత్వం పై తీవ్రమైన నెగిటివిటీ రావడాన్ని చూసి , మెల్లగా ఈ పథకానికి పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తుందా?, నేడు మంత్రి గుమ్మడి సంధ్య రాణిశాసన మండలి లో చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ 'ఉచిత బస్సు పథకం ఏ జిల్లాకు సంబంధించిన మహిళలు, ఆ జిల్లాలో పర్యటించడానికి మాత్రమే. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు పర్యటించడానికి కాదు, అలా మేము ఎప్పుడూ చెప్పలేదు' అంటూ ఆమె చెప్పుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఇలా చేయలేదు. మహిళలకు తెలంగాణ లో ఒక చోట నుండి మరో చోటకు ఎక్కడికి వెళ్లినా ఉచితమే. దీని వల్ల లాభాలు కంటే నష్టాలే ఎక్కువ జరిగాయి. ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయి.అందుకే పథకం ఎప్పటి నుండి అమలు చేయబోతున్నారు అనే దానిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఈ పథకం పై ప్రభుత్వం విధి విధానాలు ఎలా ఉండబోతుందో ఈరోజు మంత్రి వ్యాఖ్యలతో అర్థం అవుతుంది. సూపర్ 6 లో ప్రస్తుతం సామజిక పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ పథకాలు అమలు అయ్యాయి. మిగిలిన పథకాలలో అత్యంత కీలకమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటివి మే నెల నుండి ప్రారంభించబోతున్నట్టు ఇప్పటికే అసెంబ్లీ లో పలు మార్లు కూటమి నేతలు అధికారికంగా ప్రకటించారు. మరి ఎంతమేరకు ఈ పథకాలను అమలు చేస్తారు?, ఇచ్చిన మాట మీద నిలబడుతారా లేదా అనేది చూడాలి. ఆరు నెలలు జనాలు కూడా ఈ పథకాల గురించి అడగలేదు. కొత్త ప్రభుత్వం కదా, కాస్త సర్దుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఉన్నారు. కానీ ఆరు నెలల తర్వాత ఈ పథకాలు గురించి అడగడం మొదలు పెట్టారు, జనాల్లో నెగిటివిటీ పెరిగింది.ఉచిత బస్సు ప్రయాణం పై ప్రభుత్వం మీద గట్టి ఒత్తిడి జనాలు చేయడం లేదు కానీ, 'తల్లికి వందనం' పథకం పై మాత్రం చాలా గట్టి ఒత్తిడి చేస్తున్నారు. ఎందుకంటే మాజీ సీఎం జగన్, ప్రభుత్వాన్ని స్థాపించిన ఆరు నెలలకు ఈ పథకాన్ని ప్రారంభించాడు. కానీ కూటమి ప్రభుత్వానికి ఆరు నెలలు దాటి 9 వ నేలలోకి అడుగుపెడుతుంది. బడ్జెట్ లో ఈ పథకానికి 9 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించారు. మే నెలలో ఒక కుటుంబం లో ఎంతమంది అమ్మాయిలు ఉంటే అంత మందికి 15 వేల రూపాయిలు ఇస్తామంటూ చెప్పుకొచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని అమలు చేస్తే కూటమి కి తిరుగు ఉండదు. చేయకపోతే మాత్రం ఘోరమైన నెగటివిటీ ని ఎదురుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన నెగటివిటీ ఉందని రీసెంట్ గా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అందరికీ అర్థమైంది, కూటమి ప్రభుత్వం ఆ స్థాయికి వెళ్లకుండా జాగ్రత్త పడుతుందో లేదో చూడాలి.

## 8 కోట్లతో షర్మిల బెజవాడలో ఇల్లు

**విజయవాడ మార్చి 8, పెన్ పవర్:** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇకపై ఆంధ్రప్రదేశ్ నుంచే పార్టీ కార్యక్రమాలు నడిపించనున్నారు. దాని కోసం విజయవాడలో ఇంటిని కొనుగోలు చేశారు. "ఆమె పూర్తిగా హైదరాబాద్‌లోనే ఉంటున్నారు క్యాడర్‌కు అందుబాటులో లేరు" అంటూ ప్రత్యర్థుల చేస్తున్న ఆరోపణలకు చెక్ పెట్టారు. ఇకపై పూర్తిగా విజయవాడలోనే ఉంటూ రాజకీయాలలు చేయబోతున్నారు. వైఎస్ షర్మిల పిసిసి అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన నాటి నుంచి విజయవాడలో తగిన నివాసం కోసం వెతుకుతున్నారు. అయితే అటు ఆమె కుటుంబం నివాసం ఉండడంతోపాటు పార్టీ ముఖ్యలను కలిసేందుకు వీలుగా ఉండే ఇల్లు దొరకడం కష్టమైంది. చివరికి పోరంకి రోడ్‌లో కామినేని హాస్పిటల్ సమీపంలో ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లాను షర్మిల కొనుగోలు చేశారు. అటు సెక్యూరిటీ పరంగానూ కూడా ఇది ఎలాంటి ఇబ్బంది లేదని షర్మిల సన్నిహితులు చెబుతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ఇల్లు షర్మిలకు చాలా బాగా నచ్చిందని అంటున్నారు. ఈ డూప్లెక్స్ విల్లా నుంచే ఇకపై షర్మిల కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల జోరు పెంచబోతున్నారు. త్వరలోనే హైదరాబాద్ నుంచి విజయవాడకు మకాం మార్చేయనున్నారు షర్మిల. ఈ విల్లాను ఎనిమిది కోట్లు ఖర్చు పెట్టి కొన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై షర్మిల దృష్టి పెట్టారు. ఒకవైపు కూటమి, రెండోవైపు వైసీపీ ఉన్నప్పటికీ రెండూ కేంద్రంలో బీజేపీతో సన్నిహితంగా ఉంటున్నాయి. కాబట్టి వాటికి ఒక ఆల్టర్నేటివ్‌గా కాంగ్రెస్‌ని బలోపేతం చేయాలనేది షర్మిల ఆలోచనగా ఉంది. అందుకే రెండు పార్టీలపై వీలుచిక్కినప్పుడల్లా ఫైర్ అవుతూ ప్రజల్లోకి దూసుకెళ్లేందుకు యత్నిస్తున్నారు. వైసిపి నుంచి బయటకు వచ్చే నాయకులను కాంగ్రెస్ వైపు ఆకర్షించడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు షర్మిల. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలపై విశ్వాసం ఉంచిందని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఉగాది తర్వాత విజయవాడ నుంచే రాజకీయం నడపడానికి షర్మిల రెడీ అవుతున్నారు. షర్మిల విజయవాడలో ఉండకుండా అతిథిలా వచ్చి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారు. నేరుగా మీడియా ముందుకు రాకపోయిన గుసగుసలు మాత్రం వినిపిస్తున్నాయ. పార్టీలో ప్రత్యర్థులుగా ఉంటూ చేస్తున్న దుష్ప్రచారానికి కూడా షర్మిల చెక్ పెట్టేస్తున్నారు. అందుకే విజయవాడకు షిఫ్ట్ అవుతున్నారు. ఇప్పటి వరకు అన్న జగన్‌పై మాత్రమే పోరాడుతూ వచ్చారు షర్మిల. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై కూడా ఫోకస్ చేయాలని భావిస్తున్నారట. ఎన్నికల హామీలు అమలు విషయంలో ప్రశ్నిస్తున్నారు. స్వరాన్ని పెంచుతున్నారు. రెండు ప్రభుత్వాల వల్ల ప్రజలకు మేలు జరిగింది లేదని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అంటకాగినా ప్రయోజనం శూన్యమనేలా విమర్శలు చేస్తున్నారు. దీన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు పోరాట పంథా ఎంచుకోనున్నారు

## స్పేస్ ఎక్స్‌కు ప్రయోగించిన కాసేపటికే పేలిన రాకెట్..

### ఉల్కాపాతాన్ని తలపించిన బ్లాస్టింగ్

**న్యూఢిల్లీ, మార్చి 8, పెన్ పవర్:** ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ తన వ్యాపారా సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ పోతున్నారు. ఈ క్రమంలో 2030 నాటికి అంగారకుడిపై నివాసం ఏర్పాటు చేసుకోవాలన్న లక్ష్యంతో ప్రయోగాలు చేస్తున్నారు. ఇందుకు స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో వ్యోమ నౌకలు, రాకెట్లు తయారు చేస్తున్నారు. ఇటీవలే ప్రైవేటు వ్యక్తులను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. తాజాగా స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌షిప్ రాకెట్ ప్రయోగంలో విఫలమైంది. ఈ రాకెట్, దాని ఎనిమిదో పరీక్షలో భాగంగా, టెక్సాస్ లోని బోకా చికా నుంచి గగనంలోకి ఎగిరింది. అయితే, అంతరిక్షంలోకి ప్రవేశించిన కొద్ది సమయంలోనే రాకెట్ పేలిపోయి ముక్కలైంది. ఈ పేలుడు శకలాలు దక్షిణ ఫ్లోరిడా మరియు బహమాస్‌లోని ప్రాంతాల్లో పడ్డాయి, ఇది దాదాపు 500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ సంఘటన వల్ల విమాన సేవలకు కొంత అంతరాయం కలిగింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ప్రయోగం చంద్రుడు, అంగారక గ్రహాలపైకి మానవ సహిత ప్రయాణాల సామర్థ్యాన్ని పరీక్షించడానికి, అలాగే డమ్మీ ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించినది. అయితే, ఈ ఏడాదిలో ఇది రెండో విఫలమైన ప్రయోగం కావడం గమనార్హం. జనవరి 2025లో జరిగిన స్టార్‌షిప్?7 ప్రయోగంలో కూడా రాకెట్ పేలి, శకలాలు కరేబియన్ సముద్రంలోని టర్క్స్ మరియు కైకోస్ దీవులపై పడ్డాయి. తాజాగా స్టార్‌షిప్ రాకెట్ ఇప్పటివరకు ఎనిమిది పరీక్షలను ఎదుర్కొంది. వీటిలో మే 2021లో జరిగిన ఎస్ఎన్?15 టెస్ట్ ఫ్లైట్ మాత్రమే పాక్షికంగా విజయవంతమైంది. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాకెట్‌గా పేరొందిన స్టార్‌షిప్ 123 మీటర్ల (403 అడుగులు) ఎత్తుతో నాసా యొక్క శాటర్న్?ఎ రికార్డును అధిగమించింది. దీని నిర్మాణానికి స్పేస్‌ఎక్స్ సుమారు 830 కోట్ల రూపాయలు వెచ్చించింది. ఈ రాకెట్‌ను అంగారకుడు మరియు చంద్రుడిపైకి మానవులను చేర్చే లక్ష్యంతో రూపొందించారు.విఫలమైనప్పటికీ, స్పేస్‌ఎక్స్ ఈ పరీక్షలను 'వేగంగా విఫలమై, వేగంగా నేర్చుకోవడం' అనే విధానంలో భాగంగా చూస్తోంది. ఈ సంఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తు చేస్తోంది.తదుపరి ప్రయోగాలకు అనుమతి ఈ దర్యాప్తు ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.

# చంద్రబాబు మాటల్లో అంత అర్ధమా
# లోకేశ్ కు బాధ్యతలేనా

**విజయవాడ, మార్చి 8, పెన్ పవర్:** ఒక్కోసారి నేతల నుంచి వచ్చే మాటలకు అర్థాలు వేరుగా ఉంటాయి. అనుకోకుండా వచ్చినా అవి కొన్నిసార్లు నిజమవుతాయి. అదే సమయంలో తమకంటూ నేతలకు ఒక స్పష్టత ఉంటుంది. అందుకే రాజకీయాల్లో అనుభవం ఉన్న నేతలు ఏం మాట్లాడినా అందులో గూఢార్థాలు దాగి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ సభలో చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ పుస్తకావిష్కరణ సభలో చంద్రబాబు చేసిన కామెంట్స్ పైనే నేడు పార్టీలోనూ, రాజకీయంగా చర్చ జరుగుతుంది. ఈ సమాశంలో దాదాపు మూడు దశాబ్దాల తర్వాత దగ్గుబాటి, చంద్రబాబు నాయుడు కలసి ఒకే వేదికను పంచుకున్నారు. దగ్గుబాటి పుస్తకావిష్కరణ సభలో... తొలుత విశాఖలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ తనకు, చంద్రబాబు కు మధ్య వైరం ఉందని అందరూ అనుకుంటారని, అందులో వాస్తవం ఉందని, అలాగని జీవితాంతం వైరంతోనే ఉండాలా? అని ప్రశ్నించారు. ఎల్లకాలం పరుషంగా ఉండాలా? అంటూ ఆయన అన్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుని ఆనందంగా ఉన్నానన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఇద్దరం కలసి మెలసి ఉండటమే అందరికీ కావాల్సిందన్నారు. తన పుస్తకావిష్కరణకు పిలిచిన వెంటనే చంద్రబాబు రావడం సంతోషంగా ఉందని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. తాను కుటుంబంతో ఉల్లాసంగా గడుపుతున్నానని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తనను కలసి నప్పుడు తాను ఆయనను అడిగానని, ఎలా టైం పాస్ అవుతుందని తాను అడిగానని అన్నారు. రాజకీయం నుంచి తప్పుకున్న తర్వాత ఎలా కాలం గడుస్తుందని ప్రశ్నించానన్నారు. తనకు కూడా ఆ పరిస్థితి వస్తే ఎలా? అని ఆలోచించి ముందుగా ప్లాన్ చేసుకోవాలని ఆయనను ఈ విషయం అడగాల్సి వచ్చిందని అన్నారు. అయితే అందుకు తాను ఆనందంగా ఉండటానికి చాలా విషయాలు దగ్గుబాటి వెంకటేశ్వరరావు చెప్పారని,



ఇక తనకు కూడా ధైర్యం కలిగిందని అన్నారు.సాధారణంగా రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకున్నా జనంలో ఉండటమే మేలని, దానికి విశ్రాంతి ఉండదన్న చంద్రబాబు నాయుడు ఏ రాజకీయ నేతకైనా ఎప్పటికైనా రిటైర్ మెంట్ తప్పదని, అదే సమయంలో ప్రజాసేవకు విశ్రాంతి తీసుకోవాల్సిన పనిలేదని అందుకు వెంకయ్యానాయుడు నిదర్శనమని తెలిపారు. అన్న చర్చ నాయకుల్లో మొదలయింది. చంద్రబాబు నాయుడు ఏడు పదులు వయసు దాటినా నేటికీ ఉల్లాసంగా ఉంటారు. ఆయన ఫిట్ నెస్ తో మరో దశాబ్దకాలం పాటు రాజకీయం చేసే వీలుంది. అయితే తనయుడికి బాధ్యతలను అప్పగించాలనే చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారా? లేక అన్యాపదేశంగా ఆయన నోటి నుంచి వచ్చాయా? అన్నది మాత్రం తెలియకున్నా ఇప్పుడు టీడీపీతో పాటు మిగిలిన సోషల్ మీడియాల్లో ఈ మాటలు వైరల్ గా మారాయి. చంద్రబాబు మరో మూడు దశాబ్దాల పాటు పార్టీకి, రాష్ట్రానికి సేవలందించాలని నేతలు కోరుకుంటున్నారు. మరి చంద్రబాబు ఈ మాట ఎందుకన్నారన్నది మాత్రం పార్టీ నేతల్లో కొంత చర్చ జరుగుతూనే ఉంది. ఇప్పటికే పార్టీ బాధ్యతలను నారా లోకేశ్ అంతా తానే అయి చూసుకుంటున్నారు. దీంతో కావాలనే అన్నారని కొందరు పోస్టులు పెడుతున్నారు.

# చంద్రబాబు ఇలా... జగన్ అలా

**తిరుపతి, మార్చి 8, పెన్ పవర్:** ఏపీ సీఎం చంద్రబాబుపై అనేక రకాల విమర్శలు ఉండేవి. ఆయన కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వరని? బంధుత్వాలను పక్కన పెడతారని.. అలా చేస్తే మరో రాజకీయ కేంద్రంగా మారుతారని భావిస్తారని.. ఇలా ఎన్నెన్నో ప్రచారాలు ఉండేవి. నందమూరి కుటుంబాన్ని తొక్కేసి ఎదిగారని కూడా ఆరోపణలు ఉండేవి. అయితే క్రమేపీ ఆరోపణలన్నీ కరిగిపోతున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. తాజాగా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావును ఆత్మీయ ఆలింగనం చేసుకుని దగ్గర చేర్చుకున్నారు చంద్రబాబు. తెలుగు నాట ఈ ఇద్దరు తోడల్లుళ్ల మధ్య జరిగిన పొలిటికల్ ఫైట్ అందరికీ తెలిసిన విషయమే. చంద్రబాబును విభేదించే దగ్గుబాటి తనకు తానుగా దగ్గరయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.టిడిపిసంక్షోభ సమయంలో చంద్రబాబుతో పాటు దగ్గుబాటి కలిసి ఉండేవారు. చంద్రబాబు సీఎంగా, వెంకటేశ్వరరావు మంత్రిగా ఉండేవారు. కార్యక్రమంలో వారిద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన వెంకటేశ్వరరావు చంద్రబాబు అంటేనే మండిపడే వారని అందరికీ తెలిసిన విషయమే. అటువంటి వెంకటేశ్వరరావు అదే చంద్రబాబును ఆశ్రయించారు. తమ మధ్య గ్యాప్ ఉండేదని చెప్పుకున్నారు. కానీ కుటుంబం అంటే కలిసిపోవాలి కదా అని అర్థం వచ్చేలా మాట్లాడారు. అటు దగ్గుబాటి పురందేశ్వరి సైతం తన చెల్లెలి భర్త విషయంలో గౌరవంగానే ఉంటున్నారు.

ఆది నుంచి నందమూరి కుటుంబం చంద్రబాబు పట్ల గౌరవభావంతోనే ఉంది. టిడిపిలో సంక్షోభ సమయంలో చంద్రబాబు చేసిన పనికి వెన్నుపోటు అన్నారు. కానీ ఉమ్మడి ఏపీ ప్రజలు ఆశీర్వదించారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు సైతం నమ్మకం పెట్టుకున్నారు. అదే సమయంలో నందమూరి కుటుంబానికి చెందిన హరికృష్ణ బతికున్నంత వరకు బావ చంద్రబాబు తోనే కొనసాగారు. మధ్యలో విభేదించి వెళ్లిపోయిన హరికృష్ణ ను చేరదీసి రాజ్యసభ పదవి ఇచ్చారు. బాలకృష్ణ ద్వారా నందమూరి కుటుంబాన్ని ఐక్యం చేసి తన వైపు తిప్పుకోగలిగారు. దశాబ్దాలుగా వైరంతో ఉన్న తోడల్లుడు దగ్గుబాటి కుటుంబాన్ని సైతం చేరదీయగలిగారు.అయితే చంద్రబాబు సరే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఆ విధంగా చేరదీయగలరా? అనే ప్రశ్న వినిపిస్తోంది. జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా విభేదించారు సోదరి షర్మిల. ముందుగా వ్యక్తిగతంగా సోదరుడికి దూరమయ్యారు. తరువాత రాజకీయంగా రూటు మార్చారు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా దెబ్బతీశారు. మరోవైపు బాబాయ్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు. తన తండ్రి హత్య విషయంలో నేరుగా జగన్మోహన్ రెడ్డిని నిందిస్తున్నారు. మరోవైపు జగన్మోహన్ రెడ్డి తల్లి





విజయమ్మ.. కుమారుడు కంటే కుమార్తెకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు చంద్రబాబు మాదిరిగా ఇంట గెలిచే ఛాన్స్ జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదు. దానికి మరికొంత సమయం పట్టే పరిస్థితి ఉంది.

**షర్మిల ట్రాప్ లో విజయమ్మ**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదం పెను ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో కుమార్తె షర్మిల వైపు విజయమ్మ నిలిచారు. ఇటీవల సరస్వతి పవర్ వాటాల విషయంలో స్పష్టత ఇచ్చారు. జరిగిన విషయాన్ని మీడియాకు వెల్లడించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు జగన్మోహన్ రెడ్డి. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదంపై అనేక విషయాలను బయటపెట్టారు. ఇంతటి వివాదానికి కారణం షర్మిల అని వ్యాఖ్యానించారు. షర్మిల అత్యాశతోనే సమస్యలు వస్తున్నాయని వివరించారు. కోర్టు కేసుల దృష్ట్యా వాటాలు అమ్మ పేరిట ఉంచితే.. గిఫ్ట్ డీడ్ లను అడ్డుపెట్టుకొని షర్మిల కాజేయాలని చూస్తోందని జగన్ ఆరోపించారు. అందుకే షర్మిలపై ఒకప్పటి ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు లేవని చెప్పుకొచ్చారు జగన్. కొద్దిరోజులుగా సరస్వతీ పవర్ వాటాల బదలాయింపు వ్యవహారంలో వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ ఎన్సీఎల్టిలో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. వాటాల విషయంలో తల్లి విజయమ్మను ముందు ఉంచి షర్మిల వెనుక వ్యవహారం మొత్తం నడిపిస్తోందని చెప్పుకొచ్చారు. షర్మిల తన పంతం నెగ్గించుకోవడానికి అక్రమ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వాటాల వివాదంలో తల్లి విజయమ్మ ఆవేదనను అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. తన తల్లి పై గౌరవం ఉందని.. కానీ ఆమె వెనుక ఉండి చెల్లి చేయిస్తున్న అక్రమాలు అడ్డుకోవడానికి పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు.షర్మిల తీరు తో తనకు చాలా నష్టం జరిగిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత రాజకీయ, విభేదాలతో తల్లిని అడ్డం పెట్టుకుని వాటాలను బదలాయించడం వల్ల తనకు నష్టం వాటిల్లిందని జగన్ వివరించారు. హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని.. చేయి దాటకుండా ఉండేందుకు తనతో పాటు భారతి అమ్మ విజయమ్మ ద్వారా ప్రయత్నాలు చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. కానీ అవేవీ ఫలించలేదని చెప్పుకొచ్చారు. అందుకే కోర్టుకు ఆశ్రయించవలసి వచ్చిందని చెప్పారు. షర్మిల ఏ కంపెనీలోనూ పెట్టుబడి పెట్టలేదని, నిర్వహణలో భాగస్వామ్యం కాలేదని వివరించారు.తన తల్లి విజయమ్మను షర్మిల బలి పశువు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు జగన్మోహన్ రెడ్డి. మా వాటాలను అక్రమంగా లాక్కోవడానికి షర్మిల ప్రయత్నిస్తున్నారని అఫిడవిట్ లో పేర్కొన్నారు. కంపెనీ చట్టంలోని సెక్షన్ 59 కింద రిజిస్టర్లో పేర్లను మార్చినప్పుడు.. సరైన కారణం ఉంటే జోక్యం చేసుకునే పరిధి ట్రిబ్యునల్ కు ఉంటుందని ఆ పిటిషన్ లో స్పష్టం చేశారు.ఒక పథకం ప్రకారం తన తల్లి విజయమ్మను షర్మిల తెరపైకి తెచ్చారని జగన్మోహన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. గిఫ్ట్ డీడ్ ప్రక్రియ పూర్తి కాలేదని? వాటాల సర్టిఫికెట్లను తల్లి విజయమ్మకు అందజేయలేదని చెప్పారు. చెల్లితో ఉన్న వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో ఈ పిటిషన్ వేశామనడం అవాస్తవమని జగన్ పేర్కొన్నారు. కేవలం న్యాయబద్ధంగా తమ ఆస్తులను కాపాడుకునేందుకే ఈ పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి. మొత్తానికైతే తన తల్లి ద్వారా షర్మిల బ్లాక్మెయిల్ చేస్తున్నారని అర్థం వచ్చేలా మాట్లాడుతున్నారు జగన్. మరి వారి వివాదం ఎంత దూరం వెళుతుందో చూడాలి

## 27 రూపాయిలు ఎక్కువకు అమ్మినందుకు .27 లక్షల 27 వేల రూపాయలు జరిమానా

**రాజమండ్రి, మార్చి 8, పెన్ పవర్:** ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరిస్తుంటారు అధికారులు. ఈ క్రమంలో అధిక ధరలకు వాటర్ బాటిల్స్ విక్రయించిన హోటల్ యాజమాన్యానికి ఏకంగా రూ.27 లక్షల జరిమానా విధించారు. నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు ఉత్పత్తులు విక్రయించడం నేరమేనని, వినియోగదారులు తమ హక్కులు తెలుసుకుని న్యాయం కోసం ప్రశ్నించాలని అధికారులు సూచించారు.కుసుమ కళ్యాణ్ అనే వ్యక్తి హైదరాబాద్ ట్యూలిప్స్ గ్రాండ్ హోటల్ లో ఇటీవల 3 వాటర్ బాటిల్స్ కొన్నారు. వాస్తవానికి ఒక్కో లీటర్ వాటర్ బాటిల్ ధర రూ.20 కాగా, మూడు వాటర్ బాటిల్స్ ధర రూ.60 అవుతుంది. కానీ హోటల్ సిబ్బంది కస్టమర్ నుంచి అధికంగా వసూలు చేశారు. ఎమ్మార్పీ కంటే 27 రూపాయలు అదనంగా వసూలు చేశారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు వాటర్ బాటిల్స్ విక్రయించడంపై కస్టమర కుసుమ కళ్యాణ్ కాకినాడలో వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. హోటల్ హైదరాబాదులో ఉన్న వినియోగదారుడు తన ప్రాంతం కాకినాడ కనుక, ఎక్కడైనా కేసులు వేయవచ్చు అని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ సభ్యురాలు సుశి తెలిపారు. ఒక్కో వాటర్ బాటిల్ నిర్ణీత రుసుము రూ.20 కాగా, కస్టమర్ నుంచి 29 రూపాయలు .. మొత్తం మూడు బాటిల్స్ కు రూ.87 తీసుకున్నారు హోటల్ సిబ్బంది. రూ.27 అదనగా తీసుకున్నారని.. ఇది అన్యాయమని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ లోని హోటల్ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదని అధికారిణి సుశి తెలిపారు. దాంతో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న హోటల్ మేనేజ్ మెంట్‌కు రూ.27 లక్షల 27 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. 25 లక్షలు తెలంగాణ సీఎం సహాయ నిధికి, వినియోగదారుడికి 25000, హోటల్ యజమాన్యం కోర్టుకి 2000 చెల్లించాలని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ అధ్యక్షులు రఘుపతి, మెంబర్ సుశి ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగినా వినియోగదారుడు కాకినాడకు చెందిన వ్యక్తి కనుక ఇక్కడ ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ లో అయినా ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రశ్నించేతత్వం లేకపోతే నష్టం జరుగుతుంది. ఇలాంటి జడ్జిమెంట్ ద్వారా ఎమ్మార్పీ ధరలకు విక్రయాలు జరిగే అవకాశం ఉంటుంది. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఏది విక్రయించినా నేరమే అవుతుంది. అందుకే మేం నోటీసులు జారీ చేశాం. మీడియా ద్వారా విషయం చెబితే అందరికీ తమకు జరుగుతున్న అన్యాయం గురించి అవగాహనా వస్తుంది. వేగంగా మూడు నెలల్లో వినియోగదారుల సమస్య పరిష్కరించాలని కన్జ్యూమర్ ఫోరమ్ యాక్ట్ లో ఉంటుంది. మేం జడ్జిలం కాదు. కానీ మాకు ఉన్న అధికారంతో వినియోగదారుల సమస్యను పరిష్కరిస్తాం.' అని ఫోరమ్ అధికారిణి సుశి తెలిపారు.కుసుమ కళ్యాణ్ అనే సాఫ్ట్ వేర్ ఇంజినీర్ హైదరాబాద్ లో హోటల్ ట్యూలిప్ గ్రాండ్ లో ఫ్రెండ్స్ తో కలిసి భోజనం చేశాడు. అధిక ధరలకు విక్రయంచడాన్ని ప్రశ్నిస్తే యాజమాన్యం పట్టించుకోలేదని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ అధ్యక్షులు రఘుపతి తెలిపారు. గతంలో పలు రాష్ట్రాల్లోనూ ఇలాంటి కేసులు నమోదయ్యాయని, ఒక్క రూపాయి కంటే అధికంగా వసూలు చేసినా.. ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవన్నారు.

## ఫైనల్‌కు ముందు టీమిండియాకు బిగ్ టెన్షన్..
# ప్రాక్టీస్ చేస్తుండగా కోహ్లీకి గాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కు ముందు టీమిండియాకు బ్యాడ్ న్యూస్. స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ప్రాక్టీస్ చేస్తూ గాయపడ్డట్టు సమాచారం. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో నెట్ సెషన్‌లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు కోహ్లీకి స్వల్ప గాయాలయ్యాయట. నెట్స్‌లో ఫాస్ట్ బౌలర్‌ను ఎదుర్కొంటున్న సమయంలో కోహ్లీ మోకాలికి గాయమైంది. దీంతో కోహ్లీ వెంటనే ప్రాక్టీస్ సెషన్ ఆపేసినట్టు సమాచారం. ఫైనల్ కు ఒక రోజు ముందు కోహ్లీకి గాయపడడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. గాయం అయిన వెంటనే ఫిజియో మోకాలికి స్ప్రే చల్లారు. దెబ్బ తగిలిన చోటు కట్టు కట్టారు. దీంతో కోహ్లీ వెంటనే ప్రాక్టీస్ సెషన్ ఆపేసినట్టు సమాచారం. నివేదికల ప్రకారం కోహ్లీకి స్వల్ప గాయమైనట్టు తెలుస్తుంది. గాయం తర్వాత కోహ్లీకి కొద్దిగా నొప్పి అనిపించినా ఆ తర్వాత ఎలాంటి ఇబ్బంది లేకుండా కనిపించాడని తెలుస్తుంది. భారత కోచింగ్ సిబ్బంది కోహ్లీ గాయం తీవ్రమైనది కాదని.. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ సమయానికి పూర్తి ఫిట్ గా ఉంటాడని స్పష్టం చేశారు. ఒకవేళ కోహ్లీ గాయం కారణంగా మ్యాచ్ ఆడకపోతే విజయావకాశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. కోహ్లీ మ్యాచ్ కు అందుబాటులో లేకపోతే అతని స్థానంలో రిషబ్ పంత్ తుది జట్టులోకి వస్తాడు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలోనూ కోహ్లీ తన హవా చూపిస్తున్నాడు. నాలుగు మ్యాచ్ ల్లో 72.33 సగటుతో 217 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్ట్ లోద నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. వీటిలో పాకిస్థాన్ పై చేసిన సెంచరీతో పాటు సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై చేసిన 84 పరుగుల మ్యాచ్ విన్నింగ్ నాక్ ఉంది. ఫైనల్లోనూ కోహ్లీపై భారీ అంచనాలు ఉన్నాయి. దుబాయ్ వేదికగా

ఆదివారం (మార్చి 9) భారత్, న్యూజిలాండ్ మధ్య ఫైనల్ జరగనుంది. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ కోసం ఇరు జట్లతో పాటు క్రికెట్ ప్రేమికులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ మ్యాచ్ లో ఇండియా క్లియర్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. ఏ జట్టు గెలిచినా వారికి రెండో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ అవుతుంది. మ్యాచ్ మధ్యాహ్నం 2:30 నిమిషాలకు జరుగుతుంది. టాస్ 2:00 గంటలకు వేస్తారు. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్%-%18, జియో హాట్‌స్టార్‌లో లైవ్ ప్రసారమవుతుంది.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్.. విండీస్ విధ్వంసకర ఓపెనర్ రికార్డ్‌పై కోహ్లీ గురి



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రతి మ్యాచ్ లో ఏదో రికార్డ్ బ్రేక్ చేస్తూనే ఉంటాడు. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలోనూ దుమ్ము లేపుతున్నాడు. నాలుగు మ్యాచ్ ల్లో 72.33 సగటుతో 217 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్ట్ లో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఫైనల్ మ్యాచ్ కు ముందు అతను మరో రెండు రికార్డ్స్ తన ఖాతాలో వేసుకునేందుకు సిద్ధమయ్యాడు. దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) న్యూజిలాండ్ తో జరగనున్న మెగా ఫైనల్లో కోహ్లీ 55 పరుగులు చేస్తే ఏ రికార్డ్స్ బద్ధలవుతాయో ఇప్పుడు చూద్దాం.

**ఛాంపియన్స్ ట్రోఫీలోకి అత్యధిక పరుగులు:**

ఛాంపియన్స్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 17 మ్యాచ్ ల్లో 746 పరుగులు చేశాడు. ఆదివారం న్యూజిలాండ్‌తో జరగబోయే మ్యాచ్‌లో కోహ్లీ 46 పరుగులు చేస్తే.. ఈ టోర్నమెంట్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలుస్తాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ 17 మ్యాచ్‌లు ఆడి 791 పరుగులు చేసి టాప్ ఉన్నాడు. కోహ్లీ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. బహుశా కోహ్లీకి ఇదే చివరి ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ కావొచ్చు.

**సచిన్ తర్వాత స్థానం:**

వన్డేల్లో ఇటీవలే ఫాస్టెస్ట్ 14000 పరుగులు పూర్తి చేసుకొని రికార్డ్ సృష్టించిన కోహ్లీ.. కివీస్ తో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లో సంగక్కర రికార్డ్ బ్రేక్ చేసేందుకు సిద్ధమయ్యాడు. మరో 55 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో సంగక్కరకు అధిగమించి సచిన్ తర్వాత రెండో స్థానానికి చేరుకుంటాడు. ప్రస్తుతం 301 వన్డేల్లో కోహ్లీ 14,180 పరుగులు చేయగా.. సంగక్కర 14234 పరుగులు చేశాడు. ఓవరాల్ గా ఈ లిస్ట్ లో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ 18426 పరుగులతో అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం కోహ్లీ ఉన్న ఫామ్ కు ఈ రికార్డ్స్ బ్రేక్ చేయడం పెద్ద కష్టం కాకపోవచ్చు. ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు ఇన్నింగ్స్ లో కోహ్లీ ఖాతాలో పాకిస్థాన్ పై చేసిన సెంచరీతో పాటు సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై చేసిన 84 పరుగుల మ్యాచ్ విన్నింగ్ నాక్ ఉంది. ఫైనల్లో విరాట్ అత్యధిక ఝరుగులు చేసిన ఆటగాడిగా గోల్డెన్ బ్యాట్ గెలుచుకునే అవకాశాలు కూడా ఉన్నాయి.

# ఆరో స్థానంలో రాహుల్ బ్యాటింగ్.. టీమిండియా బ్యాటింగ్ కోచ్ ఏమన్నాడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ప్రస్తుతం జరుగుతన్న ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. రాహుల్ లాంటి అద్భుత ప్రతిభ గల ఆటగాడిని ఆరో స్థానంలో బ్యాటింగ్ కు పంపడంపై హెడ్ కోచ్ గంభీర్ తో పాటు జట్టు యాజమాన్యంపై తీవ్ర విమర్శలొచ్చాయి. ముఖ్యంగా రాహుల్ కంటే ముందు అక్షర్ పటేల్ ను బ్యాటింగ్ కు దిగడం ఆశ్చర్యానికి గురి చేసింది. జట్టు విజయాల కోసం రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్ ను మార్చి అతని కెరీర్ ను నాశనం చేస్తున్నారని నెటిజన్స్ అంటున్నారు. బ్యాటింగ్ లో ఇలా మార్పులు చేయడం రాహుల్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. అయితే రాహుల్ కు ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదని టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ చెప్పాడు. రాహుల్ ప్రతిభను హైలెట్ చేస్తూ ప్రశంసల వర్షం కురిపించాడు. " రాహుల్ ఓపెనింగ్ చేయగలడు. నాలుగు, ఐదు స్థానాల్లో బ్యాటింగ్ ఆడగలడు. ఆరో నంబర్ లోనూ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఏ పాత్రలోనైనా అతను త్వరగా అలవాటు పడతాడు. అతనికి మేము ఇచ్చిన పాత్రపై చాలా సంతృప్తికరంగా ఉన్నాడు. రాహల్ పై ఎలాంటి బలవంతం లేదు". అని టీమిండియా బ్యాటింగ్ కోచ్ ఫైనల్ కు ముందు తెలిపాడు. వన్డేల్లో రాహుల్ కు ఐదో స్థానంలో సూపర్ రికార్డ్ ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్ లో ఐదో స్థానంలో 50కి పైగా యావరేజ్ ఉంది. అయితే ఏడాది కాలంగా శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్ నుండి అతను ఒక స్థానం దిగజారి ఆరో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరో స్థానంలో కూడా రాహుల్ అదరగొడుతున్నాడు. ఒత్తిడి సమయంలో కీలక ఇన్నింగ్స్ ఆడుతూ జట్టుకు విజయాలను అందిస్తున్నాడు. ఇటీవలే సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై అజేయంగా 42 పరుగులు చేసి మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.



రుహానీ శర్మ దుస్తులు ఒక సంపూర్ణ షోస్టాపర్

# డైరెక్షన్ మొదలు పెట్టిన హీరోయిన్!



బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించిన ముద్దుగుమ్మ రాధిక ఆప్టే. సినిమాలతోనే కాకుండా ఈమె వివాదాస్పద అంశాలతో, అందమైన ఫోటో షూట్స్‌తో ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది. వెండితెరపైనే కాకుండా బుల్లితెరపైనా రాధిక ఆప్టే అలరించింది. 2005లో చిన్న పాత్రతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన రాధిక తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. కేవలం ఇండియన్ మూవీస్‌లోనే కాకుండా హాలీవుడ్ సినిమాలు, విదేశీ సినిమాల్లోనూ నటించిన రాధిక ఆప్టే తన కొత్త జర్నీని మొదలు పెట్టేందుకు సిద్ధం అవుతున్నట్లు అధికారికంగా ప్రకటన చేసింది. తెలుగులో బాలకృష్ణతో లెజెండ్, లయన్ సినిమాల్లో నటించడంతో పాటు కోలీవుడ్‌లో సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమాలోనూ నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. సినిమాలు, సిరీస్‌లతో రెగ్యులర్‌గా ప్రేక్షకులను అలరిస్తూ, నటిగా తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకున్న రాధిక ఆప్టే దర్శకురాలిగా ఎంట్రీకి సిద్ధం అయింది. ఇప్పటికే ఈమె దర్శకత్వంలో సినిమా ప్రారంభం అయింది. ఈ విషయాన్ని స్వయంగా నిర్మాణ సంస్థ ప్రకటించింది. రాధిక ఆప్టే దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాకు సంబంధించిన వివరాలు బయటకు రాలేదు. కానీ సినిమా అధికారిక ప్రకటన మాత్రం నిర్మాణ సంస్థ నుంచి వచ్చింది.

సినీవీ-సీహెచ్‌డీ బ్యానర్‌లో విక్రమాదిత్య మోత్వానే నిర్మిస్తున్న 'కోట్యా' సినిమాకు రాధిక ఆప్టే దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ అధికారికంగా దృవీకరించింది. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందబోతున్న కోట్యా సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి అయిందని, త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలను వెల్లడిస్తామంటూ చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. మొత్తానికి వివాదాల నటి రాధిక ఆప్టే దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వడం కన్ఫర్మ్ అయింది. మొదటి సినిమానే యాక్షన్ థ్రిల్లర్ సబ్జెక్ట్‌ని ఎంపిక చేసుకోవడం సాహసం అని చెప్పాలి. రాధిక ఆప్టే 2005లో వాహ్! లైఫ్ హొ తో ఐసి అనే హిందీ సినిమాలో చిన్న పాత్రలో నటించి ప్రేక్షకులకు పరిచయం అయింది. తెలుగులో రక్త చరిత్ర సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో చక్కని నటనతో మెప్పించింది. అంతే కాకుండా తెలుగులో ధోనీ సినిమాలోనూ నటించి ఆకట్టుకుంది. రెగ్యులర్ కమర్షియల్ పాత్రలు మాత్రమే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పలు పాత్రల్లో నటించడం ద్వారా రాధిక ఆప్టే పలు సార్లు నటిగా మంచి పేరును సొంతం చేసుకుంది. గతంలోనే దర్శకురాలిగా సినిమాను చేస్తానంటూ ప్రకటించిన రాధిక ఆప్టే అన్నట్లుగానే దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వబోతుంది. నటిస్తూనే దర్శకత్వం అనేది రెండు పడవల ప్రయాణం వంటిది. మరి ఈ ప్రయాణంను రాధిక ఎలా హ్యాండిల్ చేస్తుంది అనేది చూడాలి.



ఈ చిక్ ఎన్‌సెంబుల్ లో చైత్ర జె ఆచార్ స్టన్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com